# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

**JUNE 1992**

**Address Correction Requested**

# SWARNA JEWELERS

*Dealers in*

## 22 Kt/24 Kt Jewelry & Gold

* Bangles
* Chains
* Rings
* Necklaces
* Coins
* Bars
* Kadas
* Chains
* Laxmi & Ganesh Coins
* Corals & Jades
* Silverware

* ALSO DIAMONDS & DIAMOND JEWELRY BY ORDER

invite you to their new show room at

284 Queen Anne Road
Teaneck, NJ 07666

11 AM to 7 PM EVERYDAY EXCEPT TUESDAY

**Phone: (201) 836-8802**
**Fax: (201) 836-4640**

Latest Designs
Excellent Workmanship
Reasonable Prices
Guaranteed Quality

Directions: **From Route 80 East & NJ Turnpike North:** Take exit 70 and follow 70B for Teaneck - Turn left at third light onto Queen Anne Road. **From Route 4:** Take exit for Queen Anne Road. **From NY City:** GW Bridge to Route 80 local and exit 70. Left on 1st light and left on third light onto Queen Anne Road.

*We also specialize in Mail Order & Exhibition Sales*

Krishna Rao & Jayabharahi Korapati




# మెరుపు దెబ్బ

ఎడిద ప్రసన్నలక్ష్మి

సదానందం వర్క్ ఎక్కువుగా వుండటం వల్ల లంచ్ బ్రేక్‌లో ఇంటికొచ్చే సరికి లేటయింది. స్కూటర్‌ను పోర్టికోలో పార్క్ చేస్తూ.... గుమ్మంలో దిగులుగా నిల్చున్న భార్య వైపు – 'ఏమైందన్నట్టు చూసాడు.

చేతిలోని టెలిగ్రాం కాగితాన్ని భర్త చేతికందించి కళ్ల నీళ్లు గుక్కింది పార్వతి మామగార్కి సీరియస్ గావుందని చదివి భార్యను ఓదార్చాడు. "మరేం పర్వాలేదు – భయపడకు నువ్విప్పుడే ఊరు బయలుదేరు" అని లోనికి తీసుకెళ్లాడు.

"మరి మీరో?" సందిగ్ధంగా అడిగింది పార్వతి.

"సారీ... పార్వతి నేనిప్పుడు రావడాన్కి కుదరదు. రేప్పొద్దుట మా ఎమ్.డి. వస్తున్నారు. ఆ మీటింగ్‌కి తప్పకుండా అటెండ్ అవ్వాలి. ఆయన కోసమే వారం రోజులుగా ఈ ఫైల్స్‌లో మునిగిపోవడం. నువ్వు చూస్తూనే ఉన్నావుకదా! రేప్పొద్దుట ఆ మీటింగ్ అయిపోగానే లీవ్ తీసుకుని వెంటనే బయలుదేరి వస్తాను". భార్యకు నచ్చ చెప్పాడు సదానందం.

ఆమె తయారయ్యేలోగా తను ప డ్డించుకుతిన్నాడు.

వెలాఖరులో భార్యను సాగనంపడానికి డబ్బులిద్దామంటే... జేబులు ఖాళీ అయిపోయాయి. ఆ ఉన్నదాంట్లోనే కొంచెం మినహాయించి మిగిలినవి భార్య కందించాడు.

పార్వతిని బస్టాండ్‌కు దిగబెట్టి, డ్యూటీకి ఆఫీసువైపు స్కూటర్ మీద దూసుకుపోతున్నాడు....

అలా దూసుకుపోతున్న స్కూటర్ నెమ్మదిగా ఆగిపోయేసరికి సదానందం గుండెల్లో రాయి పడింది. స్కూటర్‌ని మళ్లీ పరుగుతీయించాలంటే .... జేబులో మిగిలాయనుకున్న ఆ డబ్బును ఖర్చు పెట్టాల్సిందేనను కుని భారంగా నిట్టూర్చాడు.

చేసేదిలేక – దగ్గర్లో వున్న పెట్రోలు బంకు దగ్గరకు లాక్కెళ్లాడు బండిని. లీటరు పెట్రోలు పోయించమని – దానికయ్యే డబ్బును అందించాడు.

ఆ డబ్బునందుకుంటూ " ఈ ఉదయం నుంచి లీటరుకు రూపాయి రేటు పెరిగింది సార్ ఇంకో రూపాయి వస్తాది" అన్నాడు పెట్రోలు పోసే అతను.

సదానందం ఏం చెయ్యడానికీ తోచలేదు. కిళ్లీ బంక్ అతనా?— రేపిస్తాననడానికి. రూపాయికి ఠికానా లేని వాడికి స్కూటరెందుకనుకుంటే ఇలా నోటీస్ లేకుండా ధరలు పెంచడంపట్ల చిరాకుపడుతుంటే సదానందం పరిస్థితి అర్థం చేసుకున్న పక్కతను – పర్లేండి నా దగ్గర తీసుకోండి. ఈ సారి కనిపించినపుడు ఇచ్చేద్దురు గాని... రూపాయి నాణాన్ని పెట్రోలతనికి అందించాడు.

ఆ అవమానం నుంచి ఆదుకున్న అతని వైపు కృతజ్ఞత నిండిన కళ్లతో చూస్తూ..... థాంక్స్ చెప్పాడు సదానందం.

"ఏమండీ అల్లుడు అమ్మాయి హనీమూన్‌కి కాశ్మీర్ పోతారట" అంది సీతమ్మ భర్తతో.

"ఎలాగూ నేను కాశ్మీర్ పోవాలనుకున్నా కదా! అయితే నేను. అల్లుడు పోయి వస్తాం అమ్మాయి ఖర్చులు మిగిలిపోతాయి!" అన్నాడా పిసినారి భర్త.


**Jewels India Jewels Inc.**
**Kohinoor Diamonds** AT SAM & RAJ

*The Trendsetters in diamond & gold jewellery*

NUMBER ONE IN GOLD BUSINESS



**24 KT. BANGLES**
CHAINS AND KARA BARS & COINS
**22 KT. JEWELRY**
CORAL~JADE PEARLS ETC

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523
MAIL ORDERS ACCEPTED
CLOSED TUESDAYS

In case of any problem, just tell us. We will make good your loss even after you return from India.
*We Trust And Respect Your Word, Why Go Somewhere Else?*
*Do Not Settle For Less—Buy The Best*

*37-08 74th Street, Jackson Heights, N.Y. 11372*

**Great Gift Idea: For every religious gold coin you buy from us, we will donate some money to TANA or TFAS - Your Choice.**





1992 తెలుగు కళా సమితి బహుమతి పొందిన కార్టూను.

# తెలుగు జ్యోతి

**************************
సంపుటి: 9 జూన్ 1992 సంచిక: 6
**************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.



**Board of Trustees**
**1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
(201) 423-4444

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 463-1066

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mr. Krishnamraju Vegesna
(201) 316-2546

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


'భవతి భిక్షాం దేహి'
చిత్రకారిణి:
టి. శ్రీదేవి చలం, బొంబాయి

## మామాట

గత యేడాదిగా పిలుపులందే వారాంతం పార్టీలన్నీ, మనుమల పుట్టినరోజులు, వివాహ రజతోత్సవాలు, యాభయ్యవ పుట్టినరోజులు, పిల్లల స్నాతకోత్సవాలు, వివాహ సందర్భాలు వగైరాలే. వీటికి వెళ్ళినప్పుడు వయస్సు వచ్చేస్తుందోయ్ అని గుర్తొస్తోంది. 1965 నుండి మన వాళ్ళు ఎక్కువగా యిక్కడకు రాగలిగారు. అప్పుడు అందరూ ఒకే మూసలో ఉండేవారు కాబట్టి ఒకరికొకరు దగ్గరగా రాగలిగేరు – మా వాళ్ళు, పై వాళ్ళు అనే వ్యత్యాసాలు లేకుండా. వలస వచ్చిన తరువాత ఓ యిల్లు, ఓ ఉద్యోగం సంపాదించుకుని నిలద్రొక్కుకోవడానికి కనీసం పదేళ్ళయినా పట్టేది. అప్పటి పరిస్థితులు వేరు. కానీ, ఈ మధ్యకాలంలో వచ్చినవాళ్ళకు ముందు వచ్చిన వాళ్ళను వెనువెంటనే అనుసరించాలనీ, వారి జీవనరీతులను తొందరగా సాధించాలనే తపన ఎక్కువగా ఉన్నట్టు కనిపిస్తోంది. ఇది మంచిదే. కానీ, ఈ తపన మూలంగా సాంఘికంగా, సామూహికంగా వెనుకబడుతున్నారేమో ననిపిస్తోంది. అదీగాక, 'తమ వాళ్ళ' సంఖ్య ఎక్కువై తమలోనే కలుసుకోవడం వల్ల యింకో రకమైన వర్గానికి తావిస్తున్నట్టు కూడా అనిపిస్తోంది. మొన్న ఎవర్నో పిలుస్తే యింటి పేరు వగైరాలు అడగడం మొదలెట్టారు. అలాగే కొన్ని ఉద్యోగాలు ఉన్నట్టు తెలిసినప్పుడు 'మనవాళ్ళకు' చెబుదాములే అనే ఉద్దేశ్యం కలుగుతున్నట్టు తోస్తోంది. 'మనవాళ్ళ'కే మన ఇన్వెస్ట్‌మెంట్స్ యిద్దాం అనే ప్రమాదకరమైన సంఘటనలు లేకపోలేదు. 25 సంవత్సరాలక్రింద వచ్చినప్పుడు స్థానికులు మన ప్రమాణాలు, మన విద్యావిషయాలను చూచి మనకు వసతులను కలిగించేరు. అందుకనే మనం నిలద్రొక్కుకోగలిగాం. ఈ దేశంలో ఈ నూతన 'వర్గ' సంకుచిత స్వభావాన్ని అరికట్టకపోతే భవిష్యత్తులో విపరీతాలకు దారితీస్తుందనడంలో సందేహంలేదు. భారతీయులు వలసవెళ్ళిన ప్రతిచోటా ఈ పరిస్థితులే ఏర్పడ్డాయి. మీ అభిప్రాయాలు తెలుపండి.

ఇట్లు,
మీ నేస్తం,
కిడాంబి రఘునాథ్.

## తెలుగు కళా సమితి
## విషయ సూచిక


1. మెరుపు దెబ్బ....కథ..విడిద ప్రసన్నలక్ష్మి ..................3
2. మామాట..................4
3. గోడ.......గేయం........కనకప్రసాద్..................5
4. From the President.. ..................5
5. Sugars...Essay...V. Vemuri ..................7
6. 20 Qns. of the month.......Prabha Maruvada ..................9
7. మహాస్వప్నం....కథ...విజయశ్రీ..................11,12,13
8. కవితాకల్పన...గేయం.....పి.వి.బి ..................15
9. చాక్‌పీస్...గేయం...శేషం సుప్రసన్నాచార్యులు ..................15
10. వాల్ పోస్టర్..కథ..తల్లావఝల పతంజలిశాస్త్రి..................16,17,18
11. శరణాగతవత్సల...పాట..మంత్రవాది శ్రీరామమూర్తి ..................18
12. హైదరాబాదు లేఖ...ముదిగొండ శివప్రసాద్..................19
13. మళ్ళీ మళ్ళీ..ప్రాచీనకవిత..ముదిగొండ శివప్రసాద్ ..................19
14. ఆరుద్ర (4)...వ్యాసం.....పార్వతి పొన్నలూరి..................20,21
15. మధురస్మృతులు..గేయం...రాధ్యాలక్ష్మి రంగారావు ..................21
16. త్యాగరాజకీర్తన...రాణి అంబారావు..................23
17. Medicine...Poem....U. Gopala Rao ..................23
18. ఇది ఓ ప్రేమ..ఇది ఓ పెళ్ళి...కథ...జి.వి. లక్ష్మి..................25
19. గుండె శివుడికిచ్చుకో..సత్యం శంకరమంచి..................27
20. అందం – ఆయుధం...కథ..మంకర భాస్కరరావు ..................29
21. Matrimonials ..................31
22. ఓంకార వివాదం..గేయం..ఆచార్య తిరుమలరావు..................33
23. నాగులేరు...గేయం....ధనికొండ వెంకటేశ్వరి..................33
24. For Father's Day...Poem...Jayasudha..................33
25. పొడుపు – విడుపు ... గేయం.... అలివేలు..................33
26. Answers to 20 Qns...Prabha Maruvada..................37
27. Quiz of the Month...Prabha Maruvada ..................37
28. Question of the Month.....K.V. Rao..................37



<u>EDITORIAL COMMITEE:</u> Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


=============================


<u>ADVERTISEMENT DONATIONS:</u>
Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


*****************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.




# మెరుపు దెబ్బ

ఏడిద ప్రసన్నలక్ష్మి

సదానందం వర్క్ ఎక్కువుగా వుండటం వల్ల లంచ్ టైమ్‌లో ఇంటికొచ్చే సరికి లేటయింది. స్కూటర్‌ను పోర్టికోలో పార్క్ చేస్తూ.... గుమ్మంలో దిగులుగా నిల్చున్న భార్య వైపు – 'ఏమైందన్నట్టు చూసాడు.

చేతిలోని టెలిగ్రాం కాగితాన్ని భర్త చేతికందించి కళ్ల నీళ్లు గక్కింది పార్వతి మామగార్కి సీరియస్ గావుందని చదివి భార్యను ఓదార్చాడు. "మరేం పర్వాలేదు – భయపడకు నువ్విప్పుడే ఊరు బయలుదేరు" అని లోనికి తీసుకెళ్లాడు.

"మరి మీరో?" సందిగ్ధంగా అడిగింది పార్వతి.

"సారీ... పార్వతి నేనిప్పుడు రావడాన్కి కుదరదు. రేపొద్దుట మా ఎమ్.డి. వస్తున్నారు. ఆ మీటింగ్‌కి తప్పకుండా అటెండ్ అవ్వాలి. ఆయన కోసమే వారం రోజులుగా ఈ ఫైల్స్‌లో మునిగిపోవడం. నువ్వు చూస్తూనే ఉన్నావుకదా! రేపొద్దుట ఆ మీటింగ్ అయిపోగానే లీవ్ తీసుకుని వెంటనే బయలుదేరి వస్తాను". భార్యకు నచ్చ చెప్పాడు సదానందం.

ఆమె తయారయ్యేలోగా తను వడ్డించుకుతిన్నాడు.

నెలాఖరులో భార్యను సాగనంపడానికి డబ్బులిద్దామంటే... జేబులు ఖాళీ అయిపోయాయి. ఆ ఉన్నదాంట్లోనే కొంచెం మినహాయించి మిగిలినవి భార్య కందించాడు.

పార్వతిని బస్టాండ్‌కు దిగబెట్టి, డ్యూటీకి ఆఫీసువైపు స్కూటర్ మీద దూసుకుపోతున్నాడు....

అలా దూసుకుపోతున్న స్కూటర్ నెమ్మదిగా ఆగిపోయేసరికి సదానందం గుండెల్లో రాయి పడింది. స్కూటర్‌ని మళ్లీ పరుగుతీయించాలంటే .... జేబులో మిగిలాయనుకున్న ఆ డబ్బును ఖర్చు పెట్టాల్సిందేననుకుని భారంగా నిట్టూర్చాడు.

చేసేదిలేక – దగ్గర్లో వున్న పెట్రోలు బంకు దగ్గరకు లాక్కెళ్లాడు బండిని. లీటరు పెట్రోలు పోయించమనుకుని – దానికయ్యే డబ్బును అందించాడు.

ఆ డబ్బునందుకుంటూ " ఈ ఉదయం నుంచి లీటరుకు రూపాయి రేటు పెరిగింది సార్ ఇంకో రూపాయి వస్తాది" అన్నాడు పెట్రోలు పోసే అతను.

సదానందం ఏం చెయ్యడానికీ తోచలేదు. కిళ్లీ బంక్ అతనా?— రేపిస్తాననడానికి. రూపాయికి ఠికానా లేని వాడికి స్కూటరెందుకనుకుంటే ఇలా నోటీస్ లేకుండా ధరలు పెంచడంపట్ల చిరాకుపడుతుంటే సదానందం పరిస్థితి అర్థం చేసుకున్న పక్కతను – 'పర్లేదండి నా దగ్గర తీసుకోండి. ఈ సారి కనిపించినపుడు ఇచ్చేద్దురు గాని... రూపాయి నాణాన్ని పెట్రోలతనికి అందించాడు.

ఆ అవమానం నుంచి ఆదుకున్న అతని వైపు కృతజ్ఞత నిండిన కళ్లతో చూస్తూ..... థాంక్స్ చెప్పాడు సదానందం.

"ఏమండీ అల్లుడు అమ్మాయి హనీమూన్‌కి కాశ్మీర్ పోతారట" అంది సీతమ్మ భర్తతో.

"ఎలాగూ నేను కాశ్మీర్ పోవాలనుకున్నా కదా! అయితే నేను. అల్లుడు పోయి వస్తాం అమ్మాయి ఖర్చులు మిగిలిపోతాయి!" అన్నాడా పిసినారి భర్త.




**Great Gift Idea: For every religious gold coin you buy from us, we will donate some money to TANA or TFAS - Your Choice.**




1992 తెలుగు కళా సమితి బహుమతి పొందిన కార్టూను.

# తెలుగు జ్యోతి

*************************

సంపుటి: 9 జూన్ 1992 సంచిక: 6

*************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.



**Board of Trustees 1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
(201) 423-4444

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 463-1066

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mr. Krishnamraju Vegesna
(201) 316-2546

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


'భవతి భిక్షాం దేహి'
చిత్రకారిణి:
టి. శ్రీదేవి చలం, బొంబాయి

## మామాట

గత యేడాదిగా పిలుపులందే వారాంతం పార్టీలన్నీ, మనుమల పుట్టినరోజులు, వివాహ రజతోత్సవాలు, యాభయ్యవ పుట్టినరోజులు, పిల్లల స్నాతకోత్సవాలు, వివాహ సందర్భాలు వగైరాలే. వీటికి వెళ్ళినప్పుడు వయస్సు వచ్చేస్తుందోయ్ అని గుర్తొస్తోంది. 1965 నుండి మన వాళ్ళు ఎక్కువగా యిక్కడకు రాగలిగారు. అప్పుడు అందరూ ఒకే మూసలో ఉండేవారు కాబట్టి ఒకరికొకరు దగ్గరగా రాగలిగేరు – మా వాళ్ళు, పై వాళ్ళు అనే వ్యత్యాసాలు లేకుండా. వలస వచ్చిన తరువాత ఓ యిల్లు, ఓ ఉద్యోగం సంపాదించుకుని నిలద్రొక్కుకోవడానికి కనీసం పదేళ్ళయినా పట్టేది. అప్పటి పరిస్థితులు వేరు. కానీ, ఈ మధ్యకాలంలో వచ్చినవాళ్ళకు ముందు వచ్చిన వాళ్ళను వెనువెంటనే అనుసరించాలనీ, వారి జీవనరీతులను తొందరగా సాధించాలనే తపన ఎక్కువగా ఉన్నట్టు కనిపిస్తోంది. ఇది మంచిదే. కానీ, ఈ తపన మూలంగా సాంఘికంగా, సామూహికంగా వెనుకబడుతున్నారేమో ననిపిస్తోంది. అదీగాక, 'తమ వాళ్ళ' సంఖ్య ఎక్కువై తమలోనే కలుసుకోవడం వల్ల యింకో రకమైన వర్గానికి తావిస్తున్నట్టు కూడా అనిపిస్తోంది. మొన్న ఎవర్నో పిలుస్తే యింటి పేరు వగైరాలు అడగడం మొదలెట్టారు. అలాగే కొన్ని ఉద్యోగాలు ఉన్నట్టు తెలిసినప్పుడు 'మనవాళ్ళకు' చెబుదాములే అనే ఉద్దేశ్యం కలుగుతున్నట్టు తోస్తోంది. 'మనవాళ్ళ'కే మన ఇన్వెస్ట్మెంట్స్ యిద్దాం అనే ప్రమాదకరమైన సంఘటనలు లేకపోలేదు. 25 సంవత్సరాలక్రింద వచ్చినప్పుడు స్థానికులు మన ప్రమాణాలు, మన విద్యావిషయాలను చూచి మనకు వసతులను కలిగించేరు. అందుకనే మనం నిలద్రొక్కుగోగలిగాం. ఈ దేశంలో ఈ నూతన 'వర్గ' సంకుచిత స్వభావాన్ని అరికట్టకపోతే భవిష్యత్తులో విపరీతాలకు దారితీస్తుందనడంలో సందేహంలేదు. భారతీయులు వలసవెళ్ళిన ప్రతిచోటా ఈ పరిస్థితులే ఏర్పడ్డాయి. మీ అభిప్రాయాలు తెలుపండి.

ఇట్లు,
మీ నేస్తం,
కిడాంబి రఘునాథ్.

## తెలుగు కళా సమితి

## విషయ సూచిక


1. మెరుపు దెబ్బ....కథ..విడిద ప్రసన్నలక్ష్మి ......................3
2. మామాట.........................................4
3. గోడ.......గేయం........కనకప్రసాద్ ...........................5
4. From the President.. .............................5
5. Sugars...Essay...V. Vemuri ......................7
6. 20 Qns. of the month.......Prabha Maruvada ........9
7. మహాస్వప్నం.....కథ...విజయశ్రీ......................11,12,13
8. కవితాకల్పన...గేయం.....పి.వి.బి ..........................15
9. చాక్ పీస్...గేయం...శేషం సుప్రసన్నాచార్యులు ..............15
10. వాల్ పోస్టర్..కథ..తల్లావజ్ఝల పతంజలిశాస్త్రి........16,17,18
11. శరణాగతవత్సల...పాట..మంత్రవాది శ్రీరామమూర్తి ............18
12. హైదరాబాదు లేఖ...ముదిగొండ శివప్రసాద్.....................19
13. మళ్ళీ మళ్ళీ..ప్రాచీనకవిత..ముదిగొండ శివప్రసాద్ ..............19
14. ఆరుద్ర (4)...వ్యాసం.....పార్వతి పొన్నలూరి ..........20,21
15. మధురస్మృతులు..గేయం...రాజ్యలక్ష్మి రంగారావు ............21
16. త్యాగరాజకీర్తన...రాతి అంబారావు...............................23
17. Medicine...Poem....U. Gopala Rao .................23
18. ఇది ఓ ప్రేమ..ఇది ఓ పెళ్ళి...కథ...బి.వి. లక్ష్మి.................25
19. గుండె తిప్పుడికిచ్చుకో..సత్యం శంకరమంచి...................27
20. అందం – ఆయుధం...కథ..మంకర భాస్కరరావు ........29
21. Matrimonials ..........................................31
22. ఓంకార వినోదం..గేయం..ఆచార్య తిరుమలరావు.................33
23. నాగులేరు...గేయం....ధవికొండ వెంకటేశ్వరి.....................33
24. For Father's Day...Poem...Jayasudha ...............33
25. పొదుపు – విదుపు ... గేయం.... అలివేలు.......................33
26. Answers to 20 Qns...Prabha Maruvada...........37
27. Quiz of the Month...Prabha Maruvada ...........37
28. Question of the Month.....K.V. Rao...............37



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==============================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


**************************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.

**FROM THE PRESIDENT.....**

Dear Members/Guests:

The TFAS Trustees relaxed a little after the three busy months--February, March and April with New York Get-together, Thrimurthy Day, and Ugadi function respectively. Actually some of us did not really relax. We caught up on sending renewal notices to Annual Members and advertisers. The Treasurer worked on the accounts. Of course, Kidambi Ragunath worked on Telugu Jyothi.

The Annual Members are sending their renewal checks very slowly. We hate to stop sending them Telugu Jyothi like in real business, so we will send reminder or two. The cost of producing the magazine is just about equal to the dues of the Annual Members. So it hurts the Association to continue to send the magazine too long if we do not receive the dues. We would really appreciate it if the Annual Members renew their membership promptly, or even better **become Life Members**. Another minor issue-- please **send me your address change promptly** to save us 40 cents "postage due" for each magazine returned. Often the next issue is mailed before the previous issue is returned due to wrong address, so it is very important for you let us know you new address even before you move!

We are working on some future programs but due to many uncertainties we could not make any announcements yet. We typically receive many requests from artists from India and artists here. Cost and membership interest profile would not permit us to arrange all good programs. Sometimes other organizations arrange the programs we miss, and we hope you can attend programs of interest to you no matter who arranges them.

By now you must have had a chance to read and think about the youth and community pages. A serious and thought provoking letter was published in the youth page May issue. I hope the other youth and parents would address such issues and suggest some answers too through Telugu Jyothi. We are waiting for similar inputs regarding the community issues also. The magazine could be an effective vehicle for the members to tell us their experiences (both good and bad) and help other new or younger members. If you do not prefer to publish in Telugu Jyothi, you may write to me with your ideas and suggestions for any activities related to our youth and community.

**Murty P. Bhavaraju**
**President-TFAS**




Congratulations to Dr. K.V. Rao & Dr. Jyothi Rao on their Silver Wedding Anniversary on May 31, 1992. Amongst about 100 invited guests are Mr. P.V. Ramanaiah Raja, Madras and Mr. M. Chittaranjan, Hyderabad. Madhav, Lakshmi and Vijay, children of Raos arranged the event as a surprise to their parents. They deserve special commendation for their innovative idea in requesting the guests to donate any gift money to the favorite projects of their parents, Telugu Fine Arts Society and India Literacy Project.

Rao and Jyothi were married in Venkateswara Temple in Guntur on May 31, 1967.

---

Mr. P.V. Ramanaiah Raja, Founder-Managing Trustee of Raja Lakshmi Foundation and Managing Director of Ramanaiah & Co and UM Builders of Madras and Mr. M. Chittaranjan, General Manager of Bhadrachalam Paper Boards, Hyderabad, are on a private visit to the United States. Both have incessantly developed, helped and improved many cultural centers, organizations and artistes in Madras and Andhra Pradesh. We wish them to a have a pleasant tour.

## గోడ

గోడ మన వెన్నంటే వస్తోంది.
మనం రాత్రీ పగలూ కష్టించి
పగలగొట్టి వెనుదిరిగేంతలో
మన చెమట తడన్నా ఆరకముందే
తిరిగి నవ్వుకుంటూ నిలబడుతోంది
మనం వారించేకొద్దీ
మునుపటి కంటే సమున్నతంగా
భయంకరంగా
గోడ మనతోటే వస్తోంది.
కశ్మల సాగరాన్ని ఈది ఈది
ఇంక తరించాం లెమ్మని ఒడ్డెక్కి పోయి
సరిగ్గా మనం ఒకర్నొకరం కావిలించుకోబోయినపుడు
సయోధ్యలో అయోధ్యలా మన మధ్య ప్రత్యక్షమయ్యింది.
మన నాగరికతకూ పెద్దమనిషి తనానికీ
మనమే పెట్టుకున్న పరీక్షలా ఉంది
గోడ మనకు మనమే విధించుకున్న శిక్షలా ఉంది.
మన మతంలోకీ వ్రతంలోకీ
మన రక్తంలోకీ హృదయంలోకీ
ఎప్పుడో రహస్యంగా ప్రవేశం చేసింది
మన ఆశల్నీ అతిశయాల్నీ ఆసరా చేసుకుని
సరాసరి మన గుండెల్లోనే పునాదులు వేసుకుని
చిత్రంగా మనలోనే జీవం పోసుకుని
మనకు తెలీకుండానే
ఇవాళ నిన్నూ నన్నూ బలంగా శాసిస్తోంది.
దుర్భేధ్యంగా
అప్రతిహతంగా
గోడ ఇంకా మన వెన్నంటే వస్తోంది.

—కనకప్రసాద్
*Clemson, SC*

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Healthways

**(908) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

# TINT OF GOLD, CO.

**Woodbridge, New Jersey**

(From the family of
Mangalagiri Seetharamaiah
Jewelers
Visakhapatnam, A.P. India)

Offering

CORAL BEADS
CORAL ROSES
JADE LEAVES

Wholesale & Retail Enquiries
Welcome
Mail Orders Accepted
Will beat ANY PRICE

**Please call**
**(908) 855-0813**
**Evenings & Weekends**

# Sari Emporium & Sona Jewellers

A Unique Sari, Fabric, Gold &
Gold Ornament Store

16 Marconi Avenue
1341 Corner of Oak Tree Road
Iselin, NJ 08830
(908) 283-4768

Exit 131 off Garden State Parkway - Left at light - First left - Right at the light - Two blocks and make a left and find the store in the shopping center.

# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(908) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859

# Sugars

**V. Vemuri, Pleasanton, CA**

An average American consumes more than TWO pounds of sugar each week. That is, more than hundred pounds a year. There is no reason to believe that an average Indian in India consumes any less. Besides its use in coffee, tea, cool drinks and sweets, we consume sugar through a variety of snacks, salad dressings, baby foods, breads, and vegetables. Some popular breakfast cereals, are more than half sugar! After water, sugar is the main ingredient in most soft drinks! In fact, an ordinary 12-ounce soft drink has nine teaspoons of sugar. Our bodies do need sugar, but not this much.

To the scientist, the word "sugar" means a whole family of substances, be they sweet or not. The scientific name for table sugar is sucrose. The sugar found in milk is lactose. The sugar in blood is glucose. The sugar that gives sweetness to fruits is fructose. In fact, table sugar -- that is, sucrose -- is a combination of the simpler sugars glucose and fructose. Dextrose, the so-called right-handed sugar, is the one that gives honey its sweetness. Many other kinds of sugars have scientific names with the telltale ending, "-ose." Some of these sugars are not known for their sweetness. Ribose, the backbone of the DNA and RNA molecules -- the molecules of life, is not known for its sweetness. I do not even know whether it has any sweetness at all. It must be sweet, because it is life!

There are other substances that are sweet, much sweeter than sugars, but are not sugars. Ethylene glycol is a substance that is used to cool automobile engines. It is two-and-a-half times as sweet as table sugar, but it is a poison. Glycerol, which belongs to the alcohol family, (also known as glycerine) is sweet and not a poison. We can actually eat it with no ill effects. All that tastes sweet need not be a sugar and a poison need not be bitter.

Not all sugars are created equal. By one measure, the queen of all sugars is glucose because it is the only form of sugar our body can use. It is glucose that is carried by blood to every body part. For this reason, glucose is also called blood sugar. It is glucose that gives us energy. All the sugars and starches we eat are eventually converted into glucose before they enter the blood stream and carry the nourishment to the cells of the body.

Of all the sugars, perhaps the most troublesome culprit is sucrose. It is a double edged sword. It is this sugar that is responsible for dental cavities. If the mouth is not thorougly washed after eating sweets, the sugar lingers on in the mouth and provides a woderful breeding ground for bacteria that can cause bad breath as well as dental cavities. After eating foods containing sucrose, blood sugar (that is, the concentration of glucose in blood) can rise quickly (a condition called hyperglycemia) and the body controls this by releasing insulin into the blood stream. If the body cannot produce insulin, for whatever reason, the level of glucose in blood increases and the patient is said to have diabetes.

Sucrose is really a combination of two simpler sugars - glucose and fructose. Fructose, the other sugar in sucrose, is the one that gives sweetness to fruits. This sugar is absorbed into the body slower than glucose; after eating foods rich in fructose the body has an easier time controlling the yo-yoing levels of blood sugar. The sugar in an apple is perhaps better than the sugar in coffee. A teaspoon of fructose gives as much sweetness as two and a quarter teaspoons of glucose or one and three quarter teaspoons of sucrose. Since fructose is sweeter than sucrose, calorie for calorie we get more sweetness from fructose. Since obesity is related to a number of health problems, any saving in calories is important. For this reason, perhaps fructose is better than sucrose.

## Fake Sugars

Of late fake sweeteners captured the imagination of calorie concious connoisseurs. In the last decade alone, the use of artificial sweeteners in the U. S. has gone up from 6.2 to 17 pounds per year for each person. This is in addition to the consumption of regular sugar. After the controversy over the saccharin-cancer connection, many were worried about the detrimental effects of artificial sweeteners. Then came aspertame, the so-called safe sweetener. Spoon for spoon, aspertame and sugar have about the same calories; aspertame is 200 times sweeter.

Avoid the use of much sugar, wherever possible. Natural sweeteners like fruits and honey are better than the white table sugar, which is pure calories. Moderation is the hallmark of wisdom while eating. Moderation is the hallmark of wisdom, period. Good luck and good health!!

## Independent Travel Services

**Prabha Maruvada**

1111 Independence Court
West Lawn, PA 19609
(215) 670-2668
Fax No: (215) 670-9115

---

## BURGDORFF
**REALTORS**

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

---

# Rajeshwer Rao Kokkirala D.D.S.,

## Cosmetic & General Dentistry

1418 Wythe Place
Bronx, NY 10452

(Near Grand Conc. & 171th Street)

**Tel: (212) 681-8901**
**Tel: Eve: (914) 268-4920**

---

## రచనకు మీ చందా పంపించారా?




వివరాలకు:
మురళి చందూరి
191 Fairfield Dr.
Claremont, CA 91711
(714) 625-5810

విడిప్రతి: 5 డాలర్లు సం చందా: 50 డాలర్లు

---

More people count on
Metropolitan in more ways,

Life* - Health* - Disability* - IRA's
Home - Auto - Umbrella - Annuities
Retirement & Tax deferred Investments
Mortgage protection - Education
Survivorship (Estate tax saver)
*** Group plans also available**

For professional and dependable services
call today

## Chetan Wattamwar

Off: (516) 775-8444 ext 33
(718) 347-0110 ext 33
Beeper: (718) 670-9273

GET MET. IT PAYS.

**Metropolitan Life**
AND AFFILIATED COMPANIES
Metropolitan Life Insurance Co. New York, NY
Metropolitan property & Casuality Co., Warwick, RI.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

Youth forum

Prabha Maruvada

In this forum, Telugu Jyothi publishes 20 interesting question on one subject and provides answers elsewhere in this issue.
This month's subject is **WHERE IN THIS WORLD, PART 1**
As you know, the world has many natural and man-made wonders, and it is not possible to give you all at one time. It is a never-ending subject.

1. Llamas and alpaces are animals native to which continent ?
2. What country other than Canada and Mexico is closest geographically to the U.S. ?
3. Which city in Florida is closest to the Everglades ?
4. Mesopotamia is an ancient region on which continent ?
5. Which continent experiences more tornadoes than any other ?
6. What mountain range forms a physical boundry between much of Europe and Northwestern Asia ?
7. Many of the world's land speed records have been set on the Bonneville Salt Flats. These Salt Flats are in which U.S. state ?
8. Where would you find the earth's abyssal plains ?
9. The name of an Eastern region of the Appalachians comes from the French word for "foot" and for "mountain." Name this region of the Appalachians.
10. Which continent is geographically closest to Antarctica ?
11. Africa, Asia and Australia all have coastlines along which of the earth's four oceans ?
12. Part of New Mexico and which other present-day southwestern state were included in the Gadsden Purchase ?
13. The battle of little Bighorn was fought on the banks of the Little Bighorn river. In which present-day U.S. state did this historic battle take place ?
14. When Mount Vesuvius erupted in A.D. 79, it destroyed three cities. What are these three cities are ?
15. The regions of Bohemia, Moravia and Slovakia were united after World War 1 to form what country ?
16. Two of the Europe's smallest countries are surrounded by Italy. Which are they ?
17. The slogan "fifty four forty or fight" was used in connection with the Oregon Territory. To what does this number refer ?
18. ASEAN, the Association of South East Asian Nations, has six member countries. Which are those ?
19. Name the only Political entity on the mainland of South America that is not an independent country.
20. Name the only Asian country through which Equator passes ?

Answers on page number ... 37

Pure Kanjeevaram SILK SAREES

NEW ARRIVALS

VARIETIES

COLORS

Bargavi Sundararajan

Phone : (908) 819-0773
Fax (908) 985-4799

# The Fastest Way For Your Savings To Grow...

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

# మహాస్వప్నం

విజయశ్రీ

కవచకుండలాలు, బుర్రమీసాలు, మొహంమీద విభూతి కట్టులు, జరీ అంచు కండువా, జలతారులల్లిన మొఖమల్‌లాల్చీ, ఒకదానిపై ఒకటి పేర్చి అమర్చిన జరీఅంచుకుచ్చిళ్లు, పొడుగాటిచేతిబెత్తం చిరునవ్వుతో ప్రకాశిస్తున్న ముఖం – ప్రత్యక్షమయ్యాడు ఎదురుగుండా. ఎవరా అని గుర్తుపట్టానికి ప్రయత్నిస్తూ దీక్షగా ఆయనముఖంలోకి పరికిస్తూ చూశాను. ఇంతలోకి ఆయనే పరిచయం చేసుకున్నాడు, '' నా పేరు పెద్దన. అలసాని పెద్దన నండి. విజయనగరంలో ఉండేవాణ్ణి.''

అలసాని పెద్దన, విజయనగరం, కృష్ణదేవరాయలు, భువనవిజయం, మనుచరిత్ర, వరూధిని, ప్రవరుడు -- ''అటచనిగాంచె భూమిసురుడంబర ..'' మనస్సులో ఊహాప్రతిబింబాలు ఒకనితర్వాత మరొకటి తరుముకుంటూ గోచరించటం ప్రారంభించాయి. మనసునొక్కసారి ఆలోచనలు విజృంభించకుండా అదిమిపట్టి ధైర్యంగా పలకరించా ఎదురుగుండా నిలబడ్డవ్యక్తిని, '' ఏ విజయనగరం గురించి మాట్లాడుతున్నారు తమరు?''

'' మీకు అటువంటి అనుమానం వస్తుందని నాకు తెలుసు. అనవసరమయిన సందేహాలతో మీరు నన్ను పరీక్ష చెయ్యవలసిన అవసరంలేదు. మీరు తెలుసుకోవలసిన విషయాలన్నీ నేనే చెబుతాను ముందుగా సావధానంగా వింటానంటే.'' , చాలా సౌమ్యంగా, స్నేహభావంతో ఒకడుగు ముందుకివేసి నా మంచంచివర తలగడా పక్కనే కూర్చుంటూ అన్నారు. పదినిముషాలపాటు నోరుతెరుచుకుని సంభ్రమాశ్చర్యాలతో స్తబ్దుడనయి విన్నా ఆయనచెప్పినమాటలన్నీ కంప్యూటరుతో నేనుచేసుకుంటున్న పనిమానేసి.

నాలుగువందల ఏభయి సంవత్సరాలు క్రితం భూలోకవాసం విరమించి గతించిన వ్యక్తి వచ్చి నాతో మాట్లాడాడంటే నన్ను పిచ్చివాడనుకుంటారెవరైనా. కాని ఆయనికి నా మనస్సులో ఉన్న అనుమానంఏమీ తెలియకుండా మర్యాదగా విన్నాను ఆయన చెప్పినదంతా. '' ఈ సోఫాలో కూర్చోండి సావకాశంగా, ఆ మంచం బద్దీమీద సుఖంగా ఉండదు'' అంటూ ఆయనకి పక్కనున్న సోఫా చూపించా నిజంగటి మనిషితో మాట్లాడినట్లే మాట్లాడుతూ. పాపం వెంటనే పరవాలేదంటూనే లేచి రెండడుగులేసి సోఫాలో విశాలంగా సర్దుకుని కూర్చున్నాడు.

'' అయితే మీరిలా వందసంవత్సరాలకోసారి భూలోకానికి వచ్చి వెడుతున్నా రన్నమాట '' అన్నాను సంభాషణ పొడిగించటానికి. ఏం మాట్లాడ గలను అంతపురాతనకాలం మనిషితోటి. ''అంతా బాగున్నారా?'' అని చవకరకం ప్రశ్నలు వెయ్యలేంకదా.

''వందసంవత్సరాలకోసారి వచ్చేవాణ్ణి. ఈసారి ఏభయి సంవత్సరాలకే తిరిగి వచ్చాను. లోకంలో మార్పులుకూడా వడి వడిగా సాగుతున్నాయికదా.''

''కిందటిసారి వచ్చినప్పుడు ఎవర్ని కలుసుకున్నారు?''

''దేవులపల్లి కృష్ణశాస్త్రి గార్ని కలుసుకున్నాను. ఆ సమయంలో వారున్నప్రదేశంలో చాలా అల్లకల్లోలంగావుంది. రైళ్లు ఆగిపోవటం, వీధుల్లో జనాలు పరుగెత్తటం. పరిపాలకులు మనవాళ్లు కాదు వాళ్లని వదిలించుకోటానికి సర్వప్రయత్నాలు చేస్తున్నాం భగవదేచ్ఛ ఎలావుందో అంటూ చాలా నిరుత్సాహంగా మాట్లాడారు ఆయన''

''మీరు వచ్చినది పందొమ్మిదివందల నలభైరెండులోకదా. అవును ఆరోజులు భారతావనిలో చాలాకష్టదినాలు''.

నా మనస్సులో యింకా అనుమానం ఏదో పెనుభూతంలా పీకుతోంది. ఇంతధైర్యంగా నాలుగున్నర శతాబ్దాలనాటి మనిషితో నిజంగటి మనిషితోలాగా మాట్లాడేస్తున్నందుకు నాకే ఆశ్చర్యం వేసింది. లోపలలోపల ఈ జరుగున్నతందా నిజమోకాదో తెలుసుకోవటం ఎల్లాగా అని ఆలోచనలు వెర్రికెకలేసుకుంటూ పరుగెడుతున్నాయి.

''అంతక్రితం వచ్చినపుడు గురజాడ అప్పారావుగార్ని కలుసుకున్నాను.''

ఆయన నోరుతెరిచి మళ్లీ మాట్లాడేలోపుగా నేనే అన్నాను, '' తాళీదళ సంపుట ప్రకరకాంతారంబునం----చౌర్యక్రియావిరసుండై కొఱతన్ బడున్‌కుకవి''అని నిందిస్తూ మీరే చెప్పారుగా మను చరిత్రలో. మీమీద ధర్మదేవులకి మరొక అభిప్రాయం ఎందుకు కలిగింది.'' అని.

నాకూ పెద్దన గారు వ్రాసిన మనుచరిత్రతో కొద్దో గొప్పో పరిచయంవుంది అని ఆయనకి తెలియాలని నాఉద్దేశ్యం.

''ధర్మదేవతకి నామీద కోపంగాని, దురభిప్రాయంగాని లేదు. అసలు నేను వారిని మొదటిసారి కలుసుకున్నప్పుడే చెప్పారు భూలోకానికి నన్ను తిరిగివెళ్లమనడానికి కారణం. 'ఇది శిక్షకాదు. మాకు మీరు చెయ్యగలిగిన ఉపకారం ఇది' అన్నారు. 'మారన గారు మనుచరిత్ర ఇదివరకే తెలుగు వాఙ్మయంలోకి తీసుకువచ్చారు అని మీరు ఒక్కచిన్నమాట పడేసి ఉంటే ఏ గొడవలేక పోవును. మా చిత్రగుప్తుడికి ధర్మసూత్రం తు,చ తప్పకుండా పాటించవలసిందేనని మొండిపట్టు. అంచేత ఈవిధంగా మిమ్మలని కర్మకాండలో నిర్బంధించ వలసివచ్చింది' అన్నారు ధర్మదేవత.''

'' అంటే యితరుల రచనలు దొంగిలించడమే కాకుండా, యితరుల రచనలని గుర్తించకపోవటం కూడా ధర్మవిరుద్ధమని తేల్చారన్నమాట''

''అంతేగామరి. మారన వ్రాసిన పురాణం చదివాకే సంస్కృతమూలమయిన మార్కండేయపురాణం చదివాను. మారన గురించి వ్రాయక పోవటంలో వేరే దురుద్దేశ్యం ఏమీలేదు. పొరపాటు జరిగి పోయింది. మారనగారేకాదు సోముడు, శ్రీనాథుడు, పినవీరభద్రుడు, జక్కన వీరందరి రచనలూ నాకు బాగా తెలుసున్నవే. కాని నాకృతిలో సంస్కృతకవులని, కవిత్రయాన్ని మాత్రమే స్మరించి ఊరుకోవడంవల్ల నేను నిందార్హుడనయ్యాను. అయినా మించిపోయినదేమీ లేదు. ఇలా వస్తూండడంవల్ల నాకూ మనశ్శాంతిగానేవుంది.''

భౌతికజీవితం చాలించిన ఈ ప్రాణికూడా మనస్సు, మనశ్శాంతి గురించి మాట్లాడుతోంటే నాకనుమానం ఇంకాఎక్కువైంది.

''జీవితసమాప్తంలో ఆత్మ స్థూలశరీరాన్నే కాదు, మనస్సు, అహంకారము మొదలయిన వన్నీకూడిన సూక్ష్మశరీరాన్నికూడా విసర్జిస్తుందని కదా సాంఖ్యకారులు అంటారు. మీరింకా మనస్సున్నట్లు మాట్లాడు తున్నారేమిటి?''అన్నాను. నాప్రశ్న అయనని పరీక్ష చెయ్యటానికి వేశాననుకుంటారేమోనని కొంచంకంగారు పడ్డాలోపల. కాని ఏం జేస్తాం? నిజానిజాలు తెలుసుకోవాలిగా ఎలాగోలాగ.

' ధర్మదేవతకి ఆవిషయం తెలియదంటావా? భూలోకవాసానికి కావలిసిన జ్ఞానేంద్రియాలు వదిలేస్తుందేకాని, భూలోకవాసనలుతో పెరిగిన అంతరింద్రియత్రయం అంటే బుద్ధి, అహంకారం, మనస్సులు మాత్రం ఆత్మని అంటిపెట్టుకునేఉంటాయి. వాటినుండి విముక్తి చెందటానికే అనేక జన్మలు. ఇలా భూలోకానికి రావలసినప్పుడల్లా ధర్మదేవత నాకి స్థూలశరీరం అనుగ్రహిస్తాడు.''

''అంటే మీకు భౌతికజన్మలో జరిగిన విషయాలన్నీ జ్ఞాపకం ఉన్నాయా?''

''జ్ఞాపకంలేకపోవటమనేది భౌతికప్రపంచంలోనే. జ్ఞానేంద్రియాలలో ఉన్న లోటుపాటులవల్లనూ, మనస్సుకి జ్ఞానేంద్రియాలకి మధ్య సరైన సాంగత్యం లేకపోవటం వల్లనూ అటువంటి మరపులు, మందమతితనాలు వస్తాయి. నిత్యం అంటే అనుక్షణం యోగాభ్యాసనతో జీవించే మనిషికి అటువంటి అవలక్షణాలంటవు. ఒకసారి అంతరింద్రియాలని చేరిన జ్ఞానం వాటిని వదలదు. అందుకనే ఆవాసనలు జన్మజన్మకి వస్తూంటాయి వదలకుండా.'' అన్నారు పెద్దన చిఱునవ్వు నవ్వుతూ.

భగవద్గీత వందసారులు చదివినా తీరని సందేహాన్ని రెండువాక్యాలలో తీర్చేశారు. నిజమయినా, అబద్ధమయినా ఈ విజ్ఞానస్వరూపం నాకింక గురుతుల్య మయిపోయింది.

ఈ పెద్దన నిజమా, మాయా అనే అనుమానం వెనక్కి నెట్టేసి, ఈయనగురించి వివరంగా తెలుసుకోవాలనే కుతూహలం ప్రారంభమయింది మనసులో.

''మీ కుమార్తె కూడా మీలాగే చక్కని ఆశుకవిత్వం చెప్పగలిగిన ధీమంతురాలు అని లోకం చెప్పుకుంటుంది. నిజమేనా అది? ఆమెవ్రాసిన కవిత్వం ఎక్కడా కనిపించదే ?'' ధైర్యంగా ఏదో పత్రికావిలేఖరి ఇంటర్వ్యూ చేస్తున్నట్లు అడిగేశాను ఆయన్ని.

''అవును మా అమ్మాయి సుగాత్రి. అతి సుకుమారమయిన మనస్సు. ఎప్పుడూ తన ఊహాప్రపంచంలోనే తిరుగుతూ కవిత్వంచెప్పుకుంటూ ఉండేది. నేను వ్రాసిన పద్యాలు సగంరాసి వదిలేసినప్పుడు తను తీసుకుపోయి పూరించి తీసుకొచ్చేది. అకాలమరణంచెంది నన్నూ మాఆవిడ అదితిని దుఃఖసాగరంలో ముంచి వెళ్లిపోయింది. అలా అమ్మాయి పూరించిన పద్యాలన్నీ ఒక కట్టకట్టి వేరే ఎక్కడో దాచుకుందావిడ. తల్లిప్రేమ అంతులేని అగాథం. నాకిప్పటికి బాధగానే ఉంటుంది సుగాత్రి కవిత్వం ప్రంచానికి అందితే ఎంతమంది హృదయాలని తన్మయత్వం చేసేదో అని.''

ఆయన కళ్లనుంచి రాలుతున్న బాష్పకణాలు చూసి నాకు ఏమనాలో తెలియలేదు. విచారకరమయిన ప్రస్తావన ఎందుకు తెచ్చానా అనిపించింది.

''మీరు వ్రాసిన ఇతర కృతులేవీ మిగలలేదు మాకు. మనుచరిత్ర కాకుండా ఇంకా ఏమి రచించారో ఎవరకీ సరిగ్గా తెలియదు. అందరూ తలోరకంగా చెప్పుకుంటున్నారు. అసలు నిజంఏమిటో మీరే చెప్పండి.'' అన్నాను ధైర్యంగా.

''మాగురువుగారు శఠకోపయతి గారికి అంకితమిచ్చిన హరికథాసారమనే కావ్యం ఒకటి ఉండాలి. మా కృష్ణదేవయ్యని స్మరించుకుంటూ రాసిన పద్యశతకంఒకటి ఉండాలి. నాకు తోచినప్పుడల్లా మిత్రకవిబృందాన్ని సంతోషపరచడానికి పద్యాలు కట్టేవాణ్ని. ఆశువుగాచెప్పిన ఆపద్యాలెన్నో వీళ్లు వాళ్లు తాళపత్రాలపై ఘంటంతో రాసుకుని దాచుకునేవారు. నేనంతగా పట్టించుకునేవాణ్ని కాను. స్థిమితంగా కూర్చుని రాసేటంత ఓపిక ఉండేది కాదు నాకు.రాయలు పట్టుబడితే మనుచరిత్రమట్టుకు కూర్చుని వ్రాశాను. అందులో సగం పద్యాలు మా అమ్మాయి హస్తలేఖనమే. నేను చెబుతూంటే కూర్చుని ఓపిగ్గా రాసేది.''

''ఆముక్తమాల్యద కూడా మీచేతిమీదుగానే సృష్టించబడిందంటారు కొందరు .......'' నామాట పూర్తికాకుండానే అడ్డువచ్చి, '' అటువంటి మాటలు నాచెవిని పడటానికి వీలులేదు. రాయల వారంటే ఇష్టంలేని సన్యాసులు కల్పించిన పుకారులవి. ఇంకా ఇన్నాళ్లవరకూ అవి జనవాదాలుగా ప్రచారమవుతున్నాయంటే నాకు ఆశ్చర్యంవేస్తోంది. రాయలు నాకు బాల్యస్నేహితులు. రాజకీయ బాధ్యతలు లేకపోతే మనుచరిత్రకంటె మెరుగయిన ప్రబంధాలు వ్రాయగలిగిన మహాకవి అతను.''

ఒక్కసారి పెద్దనగారి దృష్టిశూన్యంలోకి ప్రసరించింది. రాయలునాటి రోజులు గుర్తుకు వచ్చిఉంటాయి. శూన్యంలోకి కాదు చరిత్రలోకో, భవిష్యత్తులోకో చూస్తున్న దృష్టి అది. మరుక్షణంలో ఆయన మళ్లీ నా ప్రపంచంలోకి వచ్చాడు. నాగదిలో ఉన్న ప్రతివస్తువుని పరికిస్తూ ఆయన నేత్రద్వయం పచారులు చెయ్యటం మొదలు పెట్టింది. నా మంచం పక్కనే టేబుల్‌మీద ఉన్న మేకింటోష్ మీద ఆనింది. కాస్సేపు దానికేసి తీక్షణంగా చూసి, '' ఈ వస్తువేమిటి, చాలావింతగా కనిపిస్తోంది?'' అన్నారు.

పెద్దనగారికి కంప్యూటరు గురించి ఏంచెప్పను? ఎలాచెప్పను?. కంప్యూటరు ఆన్‌చేసి తెలుగులో ఎంటర్ చెయ్యటం ప్రారంభించాను. నా పక్కనేఉన్న కుర్చీలో వచ్చి కూర్చుని స్క్రీన్ వైపు ఆశ్చర్యంగా చూస్తూ, '' తెలుగు అక్షరాలు వాటికవే ప్రత్యక్షమవుతున్నట్లున్నాయి. చాలా చోద్యంగా ఉంది.'' అన్నారు.

''అవి నేను ఈ కీస్ నొక్కటంవల్ల స్క్రీన్ మీదకి వస్తున్నాయి. మనం ఎప్పుడు కావలిస్తే అప్పుడు రాసుకుని దాచుకోవచ్చును. అవసరమయినప్పుడు మళ్లీ తెచ్చుకుని చదువుకోవచ్చును. కాగితంమీద అచ్చువేసుకోవచ్చును. చాలాసులభమయిన పని.''

''క్రిందటిసారి వచ్చినపుడు కృష్ణశాస్త్రి గారు, అంతక్రితం గురజాడవారు ఈ ప్రపంచంలో జరుగుతున్న చిత్రవిచిత్రమయిన విషయాలగురించి చెప్పారు. కాని ఇటువంటి అద్భుతవిశేషం వారికి తెలుసున్నట్లు లేదు.''

'' ఇది ఈ మధ్య తయారయిన పనికరమండి. ఏలిపిలో కావలిస్తే ఆలిపిలో రాసుకోవచ్చును.''

''మీరు వ్రాసిన తెలుగు ఏమయినా ఉందా చూడటినికి?''

'' నేను వ్రాసినవేమిటి, మీరు వ్రాసినవి కూడా కొన్ని నిన్ననే ఇందులో ఎంటర్ చేశా కూర్చుని''

''ఆహా! ఏది, ఏది చూపించండి. చాలావిచిత్రంగావుంది.''

మనుచరిత్రలో పంచమాశ్వాసంలో ఘట్టం. పెండ్లికుమారునివలె అలంకరించుకున్న స్వరోచి రాజవీధిని ఏనుగెక్కి వెడుతూంటే చూడటానికి ఇళ్లల్లోంచి బయటికి వచ్చిన అందమయిన ఆడవాళ్లని వర్ణించిన పది పద్యాలు వచ్చాయి స్క్రీన్ మీదకి.

"ఈ పది పద్యాలు మీకునచ్చటం ఆశ్చర్యంగానే ఉంది. వరూధినీ ప్రవరులకథనే అందరూ చెప్పుకుంటారని విన్నానేగాని, చివరి ఆశ్వాసాలలో వ్రాసినవెవరూ పట్టించుకుంటారనుకోలేదు"

"నిజమే అనుకోండి. కాని వీటిలో మీరు ఇమిడ్చిన సౌందర్య, శృంగార విలాస భావాలని వచన కవితలుగా రూపొందించి ఈ నాటి పాఠకులకి రుచిచూపించాలని నాకుతూహలం. సమయానికి మీరిక్కడే ఉన్నారుకాబట్టి మీ అనుమతి కోరుతున్నాను."

'నా అనుమతి ఎందుకయ్యా. ఈ ప్రంబంధాలు అందరి సొత్తు. ఇది నువ్వునాకు చేస్తున్న ఉపకారం. నేనే నీకు కృతజ్ఞత చెప్పుకోవాలి. కానీ తెలియక అడుగుతానూ. ప్రబంధకావ్యాలభాష ఈనాటివారికి అర్థంకాదనా మీఅభిప్రాయం? వచనకవితలోకి తర్జుమాచెయ్యటానికి పూనుకుంటున్నారు?"

"అర్థం అవుతుంది, కాని పండితులకి మాత్రమే. ఈరోజుల్లో సాహిత్యఫలం ఒక్క పండితులేకాదు అందరూ పంచుకోవాలనికదా సిద్ధాంతం పైగా అందరూ భాషాకోవిదులుగా పరిపూర్ణులవ్వక్కర్లేదుగా ఈ రోజుల్లో! సాధ్యమయినంతవరకూ ప్రతివిషయాన్ని వ్యావహారికభాషలోనే తెలియజెయ్యటం ఈ నాటి ఆచారం. ప్రపంచంలో అనేకభాషలలోంచి సంగతులు తెచ్చుకుని ఉపయోగించుకుంటున్నాం."

"మా రోజుల్లో మేంచెప్పిన కవిత్వం మా సహచరులయిన కవులకోసం, మా పోషకులయిన మహారాజులకోసం మాత్రమే. మాతోరోజా తిరిగే జనం అందరికీ అర్థం అయ్యేటట్లు రాయమని అంటూండేది మా ఆవిడ. కాని నేను పట్టించుకునేవాణ్నికాదు. తాటాకులపై, ఇనుపకడ్డీముక్కలతో విసుగులేకుండా రాయటానికి ఎంతో ఓపిక కావాలి గదా. మీలాగ ఈ విచిత్రమయిన పరికరాలు లేవుగామాకు. ఏది మళ్లీ ఒకసారి చూపించు నీ పరికరం తమాషా. సంస్కృతంలోకూడా రాయగలదా ఈ యంత్రం?"

ఓ, తప్పకుండా అంటూ దేవనాగరీ లిపిలో ఉన్న కొన్ని పేజీలు చూపించాను. చివరికి ధైర్యంచేసి అడిగేశాను మనస్సులో నన్నుఇందాకటినుంచీ బాధిస్తున్న అనుమానం తీర్చుకోవటానికి, "పెద్దనగారూ మీరు ఇది వరకు వచ్చినపుడు గురజాడ, దేవులపల్లి వంటి మహానుభావులని కలుసుకున్నారు. ఈ సారి నాలాంటి సామాన్యుణ్ని కలుసుకోవటానికి కారణమేమిటి?"

"నేను నిర్ణయించుకున్నదేమీలేదు. అదంతా ధర్మదేవులవారి ఆదేశం. వారెక్కడికి పంపిస్తే అక్కడికి వెళ్లాలిగా నేను. మీతోపరిచయం నాకవసరమని ఆయన ఎందుకు నిర్ణయించారో నాకుతెలియదు. మన ఊహాలకి అతీతమయన విషయమది."

"మీరిలా వందఏళ్ల కొకసారి వస్తూంటే ఇంతవరకూ ఎవరూ ఈవిషయం బయటపెట్టలేదేమి!" అన్నా అనుమానిస్తూ.ఒక చిన్న చిఋనవ్వు నవ్వి ఊరుకున్నారు సమాధానం చెప్పకుండా.

" అబ్బే, మిమ్మలిని అనుమానించడం లేదండి " అన్నాను కలో, నిజమో ఇంకా నిర్థాణ చేసుకోలేని పరిస్థితులో ఉన్ననేను.

"కాదోయి, విజయశ్రీ. ఇది రావలసిన సందేహమే. కాని నేనూ నీలంటివాణ్నే. కాలచక్రమహిమ ఇంకా నాకూబోధపడలేదు. ఆప్రవాహంలో నేనూ నీలాగే ఈదుతున్నాను."

నేను కంపూర్టులో ఆయన మాట్లాడిన మాటలన్నీ ఎంటర్ చేశాను. వెంటనే ఆయనకి చూపించాను " ఇదిగో మీరిప్పుడు నాతో అన్నమాటలన్నీ స్క్రీన్ మీద చూడవచ్చును. " అంటూ . ఆశ్చర్య చకితుడై చదవటం ప్రారంభించాడు. కాస్సేపు చదివింతర్వాత నావైపుతిరిగి, "గురజాడవారిని కలిసినపుడు నాకు చాలావిషయాలు చెప్పారు. ప్రపంచంలో సమాచారం ఎంతవిరివిగా సరఫరా జరుగుతోందో, భాషాప్రచారంలో జరుగుతున్న కొత్తమార్పులు ఎలాంటివో - ఏవేవో నేను కనివిని ఎరుగని విశేషాలు చర్చించారు నాతోటి. అచ్చు ముద్రణాలయాలగురించి కూడా చాలా కుతూహలంగా మాట్లాడారు" అన్నారు.

నేను ఏదో అందామనుకునే లోపలనే మళ్లీ ఆయన ప్రారంభించారు.

" పద్యం చెప్పటం, కవిత కల్పించటం, కృతి రచించటం - అనేబదులు ఇకనుంచి కవిత్వం కంప్యూట్ చెయ్యటం అంటారేమో."
ఆయన మాటల్లో మరుగుపడిన చిరుహాస్యానికి నాకు పక్కున నవ్వు వచ్చింది. ఆయన మాట్లాడడం ఆపలేదు.

" నేను పద్యం చెప్పదలుచుకున్నాననుకోండి. ఆశువుగా చెప్పే పద్యమయనా ముందు మనస్సులోపూరించాక పైకి వినిపించేవాణ్ని. పద్యంలో ఇముడ్చ దలుచుకున్న భావ, శబ్ద, సందర్భ విశేషాలన్నీ నామనస్సులో ఎక్కడో దాక్కున్నవాటిని జ్ఞాపకంతెచ్చుకుని మనస్సులోనే వాటిని అక్షరాలుగా, పదాలుగా మారటం ఊహించుకునే వాణ్ని. ఈ పరికరం చూస్తే ఇక కవులు అంత కష్టపడనక్కర్లేదేమోననిపిస్తుంది. మనకు కావలసిన మాటలన్నీ అదే జ్ఞాపకంచేస్తుంది. కల్పించిన పద్యపాదం మరచి పోకుండా అదే జ్ఞాపకం ఉంచుకుంటుంది. మనమస్తిష్కానికి బాహ్యేంద్రియంలా పనిజేస్తుంది. చాలావిచిత్రంగా ఉంది. మనుచరిత్ర రాసున్నపుడు మనోఫలకంమీద ముందు పూర్తిగా ఒకసారి వ్రాసుకున్నాక, పదిసారులు పునశ్చరణ చేసుకున్నాక ఆ తర్వాత తాళపత్రంమీదకి ఎక్కించేవాణ్ని. అసలు నాకున్న ముఖ్యమయన విద్యలలో ఒకటి ఆ జ్ఞాపకశక్తే. మరింక ఈనాటి కవులకి ఆ జ్ఞాపకశక్తి అక్కర్లేదేమో."

"అబ్బె అలా అనకండి. మనిషి జ్ఞాపకశక్తి కోల్పోయాడంటే ఇంకెందుకు పనికిరాడు. సృజనాత్మక శక్తియే పోతుంది."

పెద్దన గారు నాతోవాదించటానికి రాలేదు. నా బుజంమీద చెయ్యివేసి, " ఏదీ మీవచన కవిత చూపించండి మీ కంప్యూటరులో. ఇందీవరాక్షుని నగరంలో స్వరోచిని చూడ మచ్చటబడిన సుందరాంగనలు విజయశ్రీ మాటలలో మరింత మెరుగులు పొంది ఉండాలి....."

మరి ఎంతసేపు ఈ మహాస్వప్నం సాగిందో నాకు జ్ఞాపకంలేదు. నిజమో, కలో తెలియని సుషుప్తావస్థలో ఎంతకాలం ఉన్నానో. మా పిల్లి పరుగెత్తుకు వచ్చి మంచంమీదకి దూకి మ్యావ్, మ్యావ్ అంటూంటే నాకు మెలుకువ వచ్చింది. లేచి యిటు అటు చూస్తూ గదినాలుగువైపుల పరికించి చూశాను.

కంప్యూటరు టేబుల్ పక్కనే ఉన్న పొడుగాటి చేతిబెత్తం కనిపించింది. అది నిజమోకాదో అనే అనుమానంతో దాన్నిముట్టుకున్నాను. కుడిచేత్తోగట్టిగా పట్టుకుని కొయ్యబారిపోయి కూర్చున్నానల్లా. ఎంతసేపు కూర్చున్నానో మరి.

• • • • • •

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
ESTATE TAXES TOO

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220

Seminars on Taxes, Insurance, Pension & Estate Taxes
CALL FOR CONVENIENT LOCATIONS

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# కవితాకల్పన

పి.వి.జి.

శబ్దవేగ ప్రమాణమును భేదించి
భూనభోంతరాళ స్ఫూర్జితమై
కాంతికిరణ వేగమధిగమించి
భావతరంగ పరంపర చైతన్యమై
అనవరతం ప్రహించాలి కవిత.

సాధారణ వేగంతో
సంతృప్తిగ లోకంలో
విచారమును విస్మరించి
ప్రచారముతో ప్రాకులాడు
కవిస్థాణువుల కవిత్వం
కరుడుకట్టిన జడత్వం.

వికసించిన  పుష్పాలై
తనువు తేనెల తడుపు
మధుర సుగంధ వాసనలై
విశ్వరూప సందర్శన మిచ్చు
భావస్వరూప సందేశ స్వప్నములై
అవతరించు ఆదర్శమే కవిత.

ప్రేమకు పర్యాయపదమై
భక్తికి ఆవేశ భావమై
అన్వేషణకొక కాంచనదీపమై
ఆత్మానుభవకాంతిపుంజముల
ప్రకీర్ణించు సమతలఫలకమై
సృష్టికి విస్పష్ట స్వరూపమై
అవతరించు ఆదర్శమే కవిత.

నవరసభరిత నవ్యాలంకారమై
ఝణ ఝణ ధ్వనులకాహార్యమై
నాట్యమాడు జ్యోతిర్లతవలె
సిద్ధిమెరుగని విశేషతత్త్వమై
స్ఫులింగమై స్ఫురించవలె కవిత.

స్వరమేళగతుల ఊర్జిత స్పందన
వీణాతంత్రుల అణువుల కంపన
సర్వమానవ హృదయాకర్షణ
సర్వలోక విజ్ఞానాస్వాదన
గర్వకారణమా కవితాకల్పన.

# చాక్ పీస్ —— (*Piece of Chalk*)

తే.గీ. బ్రహ్మదేవుడు పంపగా బడికి వచ్చి
గురువు చేతియందిమిడి సద్గురువు వయ్యి
చూర్ణమై విద్యనందించి దీర్ణమగుచు
రాలు "రత్నాలు" జేయ నీరాజనమ్ము!

ఉ. నల్లని నల్లబల్ల పయి నవ్యత గొల్పెడు అక్షరమ్ము రా
జిల్లుచునుండ ఛాత్రులకు జీవితమంతయు ధన్యమౌను, వి
ద్యుల్లత వోలె నీ మెరుపు తోరణమై విరజిమ్ముచుండ నీ
వల్లన "సుద్దముక్క" వయి హారతి కర్పూరమట్లు దోచెడిన్.

చం. గురువుల హస్తపద్మమున క్రొమెరుగుల్ ప్రసరించుచుండ, వి
స్ఫురగతి చూర్ణమయ్యెదవు స్రుక్కుచు, సొక్కుచు, ముక్కలై నిరం
తరముగ ఛాత్రులెంతయును ధారుణియందు వికాసమొంద, నీ
పరమగు సేవ చేసితివి పావన మీ చరితమ్ము నేటికిన్.

ఉ. పిల్లల సంశయమ్ములను వేమరు దీర్చుచు రూపుమాపి, నీ
వెల్లడలందు నెయ్యముల నేర్పడ జాతువు సాధుగీతివై
పిల్లల మానసమ్ములను వేగముగా సవరించుదానవౌ
తెల్లని దానవమ్మ, పరదేశివిగాదు స్వదేశివే యిలన్.

సీ. బాల్యములో మహాభాగ్యమ్ము కలిగించు
    అక్షరమ్ములు నిల్పి యరిగినావు!
మధ్యవయస్సులో మాంద్యమ్ము తొలగించు
    అక్షరమ్ములు నిల్పి యరిగినావు!
వృద్ధాప్యమందున సద్ధర్మ సూక్ష్మముల
    అక్షరమ్ములు నిల్పి యరిగినావు!
అంత్యకాలమునందు ఆది దేవతవౌచు
    అచ్చెర్వు నొందించి యరిగినావు!

తే.గీ. నీదు జీవితమంతయు నిక్కముగను
ధన్యజీవితమై సదా దనరుచుండు
నీవులేనిచో విద్యకు నీడలేక
మొద్దుబారును లోకమ్ము సుద్దముక్క!

తే.గీ. నీకు భారతీదేవియె నిక్కముగను
మిత్రురాలో? నీవామెకు పుత్రవాదా?
"జ్యోత్స్న" వై వెల్గు జిమ్మిన జ్యోతివమ్మ!
నీకు జోహారు! జోహారు! నిష్ఠతోడ!

— శేషం సుప్రసన్నాచార్యులు
*Husnabad, AP*






గడ్డం మీద ఇంకా బొగ్గు మరకలు వుండి పోయాయి. ఓ కంటి కొసన పుసులు వదల్లేదు. అరుగుమీద సగం పుచ్చిన చెక్క స్తంభానికి వీపు ఆనించి కూచున్నాడు మదారవలీ. సత్తు గిన్నెలోంచి గాజు గ్లాసులోకి టీ వడబోసింది బీ.

మోకాళ్ల మీద ఒంగి గ్లాసు తీసుకున్నాడు వలీ. పీట మీద కూచుని టీ తాగుతూ తమ్ముడి వేపే చూస్తోంది బీ. మదారవలీకి పద కొండేళ్ళుంటాయి. బీ వాడి కంటే ఏడెనిమిదేళ్లు పెద్దది. ఎక్కణ్ణుంచో కాకి కోడిగుడ్డు డొల్ల తీసుకొచ్చి దొడ్లో పడేసింది. ఉదయం ఎనిమిది దాటి పోయింది. టీ చప్పరిస్తూ వలీ అడిగేడు.

"నా నెల్లేదా!"

తమ్ముణ్నే చూస్తున్నబీ త్రొటుపడి అంది.

"ఏమో నిషా దిగింది ఎల్లేదు. జేబులో ఇరవై దొరికేయి'

"రాత్రి లేటయిందా? నా నొచ్చి పండు కున్నాడు" ఆఖరి గుక్క టీ తాగి గ్లాసు గిన్నెలో పడేస్తూ చెప్పింది బీ.

"రమణమ్మ సిన్మాకి పోదావంది, పోయినా"

తమ్ముడ్నేవీ అనలేదు. గ్లాసు అక్క కందించి కాళ్లు బారచాపి కూచున్నాడు. అరుగు మూల చీపురు తీసుకుని లోపలికి వెల్లింది బీ

ఊరి మధ్య బస్తీ అది. నగరాన్ని ఓ పక్క చీలుస్తూ సూటిగా పోయే రహదారికి ఒక వేపు సినిమాహాలు, ఒక పక్క అసంఖ్యాకంగా వెలిసిన షాపు గూళ్ల మధ్య నుంచి ఓ సన్న రోడ్డు చీలి ఫర్లాంగు దూరం సాగి పల్లంలో ఆగిపోతుంది. రోడ్డు ఆగిన చోటు నుంచి బస్తీ మొదలైంది. చివికిపోయిన ఇటుక మేడలు, ఎముకలు వెళ్ళుకొస్తున్న పెంకుటిళ్ళు, గుడిశలూ, బస్తీ అంతా చిక్కుపడ్డ నల్లదారంవుండలా వుంటుంది.

లోపలికి వెళ్లడం కంటే బయటకి రావడం కష్టం. ఇళ్లను వేరుచేస్తూ కాలవలున్నాయో, రోడ్లు కాలవ లైపోయాయో చెప్పడం కష్టం. గాలి వీచినప్పుడల్లా ఇళ్లను ఆవరించివున్న దట్టమైన దుర్గంధం పొగలా చెదిరి వ్యాపిస్తూంటూంది. వర్షాకాలంలో బస్తీ అంతా మోకాళ్లలోతు నీళ్లలో కరుగుతూ వుంటుంది. మదారవలీ ఇల్లు బస్తీ మొదట్లో వుంది. తెల్ల ఎరువుల బస్తాలు కలిసి కుట్టిన పరదా పెంకుటింటి ద్వారం ముందు వేలాడుతోంది. ముందు చిన్న పంచ, లోపల రెండు గదులూ, వెనక సన్నటి అరుగూ, నాలుగు బంగీల మేర పెరడూ, పెరట్లో ఓ పక్క ఇటుక గోడల పాయఖానా, ఓ పక్క తాటాకుల స్నానాల గదీ, రెండింటికీ కప్పుల్లేవు. అరుగు మీద బారుగా నాలుగు ప్లాస్టిక్ బాల్చీలలో, ఓ సత్తు బిందెలో నీళ్లు తెచ్చి పోసింది బీ, ఉదయమే.

చీపురు తీసుకుని అరుగు మీదికి వచ్చింది బీ మొండి చీపురు చరచర శబ్దం చేస్తోంది.

"పనికి బోవా? మొకం కడగ రాదూ సరిగా?"

ఒంగి తుడుస్తున్న అక్కను చూశాడు వలీ. పాత జాకెట్టూ పరికిణీలో వుందామె. చామన చాయ, సన్నగా, పెద్ద జుట్టుతో కొంచెం పెద్ద పెదాలు. బీ అంత అందమైంది కాదు. చిత్తడి నేలలో, ఏ విత్తనమో తెలీని ఏపుగా పెరిగిన మొక్కలాంటిదామె. దానికి ప్రత్యేకమైన పరిమళం లేదు. దారిద్ర్యాన్నీ, దైన్యాన్నీ నిశ్శబ్దంగా ధిక్కరించే వక్షస్థలం బీలో కనిపించే ఒకే ఒక జీవ లక్షణం. ఒంగి తుడుస్తున్న ఆమెనే చూస్తున్నాడు వలీ. సమాధానం రాకపోయే సరికి తల ఎత్తి తమ్ముడి వేపు చూసిందామె. వాడు కళ్లు తిప్పుకున్నాడు. పక్కకి తిరిగి చిమ్మడం ప్రారంభించింది బీ.

"కొట్టేదు బోసడికే".

"నువ్వేం జేసావ్?"

"ఏమ్జేయలే"

"సర్లే ఎళ్లు"

ఒక క్షణం అలాగే కూచుని లేచాడు వలీ. చీపురు అరుగు మూల పడేసి టీ గిన్నెలు తీస్తూ అంది బీ.

"రేపు నీకు కొత్త జుబ్బా తెస్తా"

మదారవలీ నవ్వేడు. నల్లగా బక్క పలచగా వుంటాడు వలీ. పల్చటి పెదాలు ఓ పక్కకి సాగి వాడు నవ్వితే బుగ్గ మీద చిన్నసొట్ట పడుతుంది. వాడు నవ్వితే చూడ్డం బీకి ఇష్టం.

"ఎల్లు, పో"

అరుగు మీంచి గెంతి, డబ్బాతో నీళ్లు తీసుకుని పాయిఖానా వేపు నడిచాడు వలీ. గిన్నెలు తోమడం మొదలు పెట్టింది బీ. "(ఈడు అన్నం బెడతాడో, ఇంట్లోంచి బొడకో పొమ్మంటాడో!"). వలీ మెయిన్ రోడ్డు మీద కరీం హోటల్లో క్లీనరు. రాత్రి కరీం లెంప వాయించాడు. ("మూడు కప్పులు పగలేసావ్. పైసా నువు కడతావా, మీ యక్కని పంపిస్తావురా") వలీ రెండు బూతులు గొణిగేడు. అవి జనాంతికం అయి పోయేయి. వాడికి అక్కంటే చాలా ఇష్టం. వలీ ఎనిమిదో ఏట తల్లి రైలు కింద పడింది. తల్లి రైలు పట్టాల వరకూ ఎందుకు వెళ్లిందో, గేట్లోంచి వెళ్ల కుండా పట్టాల కడ్డంగా దాటడం ఎందుకో వలీకి అర్థం కాలేదు. భార్య పోయినందుకు సంతాప సూచకంగా ఖాదరు వారం రోజులు తాగేడు. తర్వాత రోజూ సాయంత్రం ఇంటికి తాగొచ్చేవాడు. ఖాదరు ఏం చేస్తుంటాడో ఎవరికీ తెలీదు. అయితే కనీసం రెండ్రోజులకోసారేనా ఇంటికొస్తూంటాడు. తాగిన నిద్రలో వుండగా బీ అతని జేబులో డబ్బు తీస్తుంటుం ది. వలీకి తండ్రి అంటే అసహ్యం. వాడికి కరీంని చూస్తే ఖాదరూ, ఖాదర్ని చూస్తే కరీం జ్ఞాపకం వ స్తారు.

వాడింకా రాత్రిళ్లు అక్కపక్కనే పడుకుంటాడు. నిద్ర మెళకువ వచ్చినప్పుడల్లా బీ గుండెల మీద చెయ్యి వేసి పడుకుంటాడు. తరచుగా వాడికి బీకి దగ్గరికా జరిగినప్పుడల్లా ఉక్కలో ఒకటి రెండు క్షణాలు ఏదో అగరొత్తుల పరిమళం వస్తుంది.

బీ గబగబ వంటచేసి స్నానం చేసింది. భుజానికి సంచీ తగిలించుకుని బయట పడింది. బీ రమణమ్మ దగ్గర కుట్టుపని చేస్తుంది. ఓ అరడజను పైగా అమ్మాయిలు ఆమె దగ్గర పని చేస్తుంటారు. కన్ను ముక్కు తీరుగా వున్న అమ్మాయి లెవరేనా చిక్కుల్లో వుంటే రమణమ్మ మనసు ఛివుక్కు మంటుంది. మార్గం చూపిస్తుంది. బుగ్గన నిత్యం నలిగే తాంబూలంతో, రిక్షా అంతా పరిపడే మధ్య భాగంతో, ఆ ప్రాంతంలో ఎవరూ రమణమ్మ కుట్టు పని చెయ్యగా చూడలేదు.

వలీ హోటలు గుమ్మం దగ్గర నుంచున్నాడు. సిగరెట్టు వెలిగించి అగ్గిపుల్ల పారెయ్య బోతూ చూశాడు కరీం.. అతనివేపే చూస్తున్నాడు వలీ.

"ఏం గావాల్రా?"

"డూటీ కొచ్చే"

"డూటీ కొచ్చేవా! ఎ వుద్దమ్మన్నాడంట చల్ బే" తలొంచుకుని నుంచున్నాడు వలీ.

"డూటీలో జేరతా"

వాడివేపు దీర్ఘంగా చూసి చెప్పేదు కరీం

"రేపురా పో! ఈణ్నుంచి పో! ఇంటికాడెవ రున్నారు?"

"దేనికి?"

"పనుందిరా"

"ఎవరూ లేరు. అక్క కుట్టు మిషను కాడికి బోయింది". మళ్ళీ రోడ్డు మీది కొచ్చేదు వలీ. జేబులో రెండు రూపాయిలున్నాయి. రోడ్డు దాటి సినిమాహాలు దగ్గర బండిలో ఇడ్లీ తిని, టీ తాగి బీడీ వెలిగించి నుంచున్నాడు మదారవలీ. రోడ్డు మీద రద్దీ ఎక్కువైంది. బస్సుల్లోంచి వెళ్ళుకొస్తున్నారు మను షులు. అప్పుడు చూశాడు వలీ. పేవుమెంటు పక్క నుంచే వెళుతోంది టైరు బండి. దాని పక్కనే నలుగురు మనుషులు పలుగూ పారలతో నడుస్తు.

న్నారు. బండి మీద బోర్లా పెద్ద రేకులతో చేసిన హోర్డింగ్. బండీ, మనుషులూ శవ యాత్రలా అనిపించింది.

''అగ్గి''

తేరుకుని చూశాడు వలీ. నలుగురు కూలీల్లో ఒకడు. నోట్లో సిగరెట్టు పెట్టుకుని ఎదురుగా నుంచున్నాడు. దమ్ములాగీ బీడి ఇచ్చాడు వలీ. ఆఖరి దమ్ములాగి బీడి అవతల పారేసి బండి వెనుక నడిచాడు. సినిమా హాలుదాటిన తరువాత కొంత దూరంలో ఖాళీ స్థలం వుంది. ఏదో ప్రభుత్వ కార్యాలయం బోర్డు, ప్రహరీ గోడ తప్ప అక్కడేవీ లేదు. బండి గోడవారగా ఆగింది. గోడని ఆనుకుని ముగ్గుతో గుర్తులు పెట్టి వున్నాయి. నలుగురూ మాట్లాడుకుని గుర్తులు పెట్టిన చోట తవ్వడం ప్రారంభించారు. లోతుగా రెండు గుంటలు తవ్వి పలుగు, పారా పక్కన పడేసి బీడీలు వెలిగించారు వాళ్లు. గుంటల్లోంచి మట్టి తీసిన చేతువ్విండా తడి మట్టి అతుక్కుపోయింది. తీరిగ్గా బీడీలు కాల్చి, బండిని గుంటల దగ్గరగా. జరిపి రేకు చట్రాన్ని కిందికి దించి నిలబెట్టేరు. వలీ దగ్గరిగా వచ్చి చూశాడు. బండి, మనుషులు అడ్డు వుండడంతో సరిగా ఏవీ కనిపించడం లేదు. రేకు చట్రాన్ని గుంటలో దింపడానికి సర్వీకాళ్లు బిగించి వున్నాయి. నలుగురూ ప్రాణప్రదంగా ఎత్తి, కేకల మధ్య బూతుల మధ్య నవ్వుల మధ్య దాన్ని పాతి నిలబెట్టేరు.

హోర్డింగ్ ఎదురుగా వచ్చి నిలుచున్నాడు మదార్ వలీ. వాడితోపాటు మరో ఇద్దరు కుర్రాళ్లు, ఓ రిక్షావాడు దాన్నే చూస్తున్నారు. రేకు కొత్త రంగులు ఎండలో తళతళ మెరుస్తున్నాయి. దీర్ఘ చతురస్రాకారంలో చక్కటి లేత రంగులు వేసింది. ఎదురుగా నుంచుని రెండు చేతులూ వెనక్కి కట్టుకుని తల పైకెత్తి ఈ సారి వలీ జాగ్రత్తగా చూశాడు. ఇరవై నిముషాలు తదేకంగా చూసిం తర్వాత హోర్డింగ్ వాడి మెదడులో మొలిచింది. మెడ నొప్పి పుట్టింది. వెనక్కి చూస్తూ సినిమా హాలు వేపు నడిచాడు వలీ. చుట్టూరా మోగే కారు హారన్‌లూ, మోటార్ల శబ్దాలూ లీలగా వినపడుతున్నాయి వలీకి. హాలు దగ్గర ఆగి కిల్లీ కొట్లో మరో రెండు బీడీలు కొన్నాడు.

రెండో బీడీ వెలిగించగానే వాడికి బీని చూడాలనిపించింది. రమణమ్మ ఇంటివేపు నడిచాడు వలీ. నడుస్తున్నా వాడి మనసులో విచిత్రమైన స్తబ్దత ఏర్పడింది. ఆ స్తబ్దతో రంగు రంగుల హోర్డింగ్ బరువుగా ఇమిడిపోయింది. వాణ్ని తేరిపార చూసి బీని బయటికి పనిమీద పంపించానంది రమణమ్మ. ఆమె ఎర్రటి నోటి వేపు ఓ సారి కోపంగా చూసి మళ్లీ రోడ్డు మీదికి వచ్చేడు వలీ. వాడికి అక్కని వెంటనే చూడాలని వుంది.

మధ్యాహ్నం వరకూ రోడ్లమీద తిరిగి ఇంటికెళ్లేడు వలీ. భోంచేస్తూ పనిలోకి వెళ్లలేదని చెప్పేడు.

''నే జెప్తాలే'' అంది బీ. వలీకి ఎందుకో అక్కని మొదటి సారి చూస్తున్నట్టుగా వుంది. మంచం ఎక్కి పండుకోగానె నిద్ర పట్టేసింది.

సాయంత్రం అయిదు దాటింది. టీ తాగి మొహం కడుక్కుని బయటకి వెళ్ళిపోయాడు వలీ. రోడ్డు దాటి సినిమా హాలు దగ్గర బీడీ వెలిగించి అప్రయత్నంగా హోర్డింగ్ దగ్గరకెళ్ళి మంచున్నాడు. లేత రంగుల్లో అందంగా వేసిన తాజమహల్ టైల్స్ ఫేక్టరీ హోర్డింగ్ అది. ('ఇంట్లో తాజ్ చల్లదనం. మీ చుట్టూ తాజ్ సౌందర్యం.') పెద్ద హాలు. హాలు నిండా రంగుల్లో పరిచిన టైల్సు. కిటికీలోంచి తోటలో చెట్ల పచ్చటి తలలు కనిపిస్తున్నాయి. సినిమాల్లో కూడా వలీ అటువంటి ఇల్లు చూడలేదు. గది మధ్యలో చల్లటి నేల మీద పడుకుని వుందామె. బోర్లా పడుకుని, ఎత్తిన రెండు కాళ్ళనూ వెనకు మడమల దగ్గర పెనవేసింది. మోచేతుల మీద ముఖం ఆనించి, విశాలమైన కళ్లు ఎత్తి చూస్తోందామె. అనిమేషలా, గంధర్వ కాంతలా ఆమెకీ పపంచం తాలూకు దుమ్మూ, ధూళీ, పెట్రోలు వాసనలూ సోకడం లేదు. ఆమె ఎదురుగా ఎవరో కుర్చీలో కూచున్నారు. మనిషి పూర్తిగా కనిపించడు. ఖరీదైన పెంటు కాళ్లు రెండూ మిలమిల మెరిసే నల్లటి బూట్లతో ఒక దాని మీద ఒకటి వేసుక్కూచున్నాడు అతను. ఆమె ఒంటి మీద సముద్ర నీలం చీరలాంటి దుప్పటీ వేసుకుంది. చీర నడుం పై భాగం తరవాత సరిపోలేదు.

నల్లటి అలలా లేచి పరుచుకున్న ఆమె జుత్తు భుజాల మీంచి వీపు మీదకి ప్రవహిస్తోంది. భుజాల క్రింద మన్నటి ఒంపుని చూస్తూ వుండిపోయాడు వలీ.

వలీ చుట్టూ చీకటి పడింది. రోడ్డు మీద దీపాలు వెలిగేయి. కార్ల కళ్ళు వెలిగేయి. వలీ రోడ్డు దాటి అవతలకి వెళ్ళేడు. హోటలు రద్దీగా వుంది. బిల్లులు వసూలు చెయ్యడంలో హడావుడిగా వున్నాడు కరీం. రేకు టేబిలు మీంచి కప్పులూ, ప్లేట్లూ, బాల్చీలోకి వేసుకుంటూ లోపల్నించి నారాయణ నవ్వేడు. చెయ్యి ఊపి, రేపొస్తానని సంజ్ఞ చేసి, మరోసారి కరీం వేపు చూసి బయల్దేరాడు వలీ. కరీంది బట్ట తల. నోట్లో రోజులో చాలా భాగం సిగరెట్టు తగలడుతూ వుంటుంది. చిన్ని కళ్ళకి సుర్మా పెట్టుకుంటాడు. చప్పి దవడల నిండా సూదులు గుచ్చినట్టు సన్నటి చిల్లులు. నోట్లో సిగరెట్ తీసినప్పుడల్లా క్లీనర్లని ఓ బూతుతో కేకెయ్యడం కరీం అలవాటు. ఖాదరు మొహం కూడా సన్న చిల్లుల మయం. వలీకి అప్పుడప్పుడు కరీం, ఖాదరు రైలు కింద పడి చచ్చి పోయినట్టు కలొస్తూంటుంది. ఒకసారి బీతో చెప్తే వాడి తలని పొట్టకి అదుముకుంటూ అరగంట నవ్వింది.

పేవ్‌మెంట్ మీది ఇనప రైలింగ్ మీద కూచున్నాడు వలీ. బాగా చీకటి పడిపోయింది. ఇంటికెళ్ళే సందు చీకటి కాలవలా వుంది. తరచుగా జనం వెళ్ళి సందు గోడవేపు మంచుని వస్తున్నారు. వలీ మనసులో ఇదివరకు లేని చైతన్యం లాటిదేదో కదలడం మొదలైంది. మళ్లీ బీ జ్ఞాపకం వచ్చింది. అక్క జ్ఞాపకం రాగానే వాడికి చాలా సంతోషం అనిపించింది.

''ఇంటికి రావా, ఈడ కూచున్నావు?''

ఉలిక్కి పడ్డాడు వలీ. బీ పక్కనే మంచుని వుంది. ఆమె చేతి ప్లాస్టిక్ బుట్టలో ఉల్లిపాయ లున్నాయి. వలీ నవ్వేడు. ఇద్దరూ చీకటి సందులోకి నడిచారు. ముక్కుకి చెయ్యి అడ్డు పెట్టుకుంది బీ.

గది మూల కోడిగుడ్డు దీపం తగ్గించి వుంది. గోడ మీద నీడల్లా రెండు బల్లులు వుండుండి కదుల్తున్నాయి. తెరిచిన కిటికీలోంచి గాలి రావడం లేదు; తరచుగా వాసన తప్ప. ఇద్దరికీ విసురుతూ బీ ఎప్పుడో నిద్రపోయింది. వలీ బోర్లా పడుకుని ఓ చెయ్యి అక్క నడుం చుట్టూ వేసి పడుకున్నాడు.

తోట రాత్రి పడ్డ వర్షానికి మెత్తగా తడిసింది. ఉదయపు ఎండలో మరీ పచ్చగా వుండి, చెట్లు కమ్మగా నిట్టూరుస్తున్నాయి. కిటికీ పక్కనే విరగపూసిన పూలు బీ గుండెల నిండా పరిమళాలు నింపుతున్నాయి. తలారా స్నానం చేసి, ఆరడానికి ఎర్ర టర్కీ టవలు చుట్టుకుందామె. లేత నీలం చీరలో బీ నీరసంగా, అందంగా వుంది. టీపాయి మీద వెండి ప్లేట్లో పరాటాలు పూల వాసనలతో కలిసి పరిమళిస్తున్నాయి. బయట కారు హారన్ మోగింది. బీ వాచీ చూసుకుంటుండగా లోపలి కొచ్చేడు వలీ. కంగారుగా వచ్చి కుర్చీలో కూచు న్నాడు. బీ వెండి గిన్నెలో కమ్మటి మాంసం కూరలో ముంచి పరాటా ముక్క తమ్ముడి నోటి కందించింది. పసుపు పచ్చ రంగు చొక్కా వలీ ఒంటి రంగులో కలిసిపోయింది. పట్టులాంటి జుట్టు గాలికి కలవరపడుతూ మొహం మీద పడుతుంటే మధ్య మధ్య బీ జుత్తు వెనక్కి తోస్తోంది.

మెట్ల మీద నుంచిని బీ బుగ్గ మీద మెత్తగా ముద్దు పెట్టుకుంది. చెయ్యి ఊపి కార్లో వెనక సీట్లో కూరుకుపోయాడు వలీ. పెద్ద పడవలా తెల్లటి కారు రోడ్డు నదిలోకి జారిపోయింది. నలుగురు మనుషులు శవాన్ని మోసుకుపోతూ అద్దంలోంచి కనిపించారు. కారు వాళ్లని దాటుతుండగా అగరొత్తుల వాసన కిటికీలోంచి వచ్చి పడింది.

''ఎవరు?''

''టీ స్టాలు కరీం బాబూ'' అన్నాడు డ్రైవరు.

ఒళ్ళో తల పెట్టుకుని జుట్టులో బంగారు వేళ్ళు కదుపుతూ నిద్రపుచ్చింది బీ. వలీ నిద్ర నీలిమలోకి జారిపోయాడు. తమ్ముడి తల మెల్లగా ఒళ్ళోంచి తెల్లటి దిండు సువాసనల్లోకి జార్చి భర్త దగ్గరకి వెళ్ళిపోయింది బీ. తల కదిపి దిండు ముఖం మీదకి లాక్కున్నాడు వలీ.

''స్స్. అంటూ''

చటుక్కున లేచింది బీ. చెమటతో తడిసిన ఆమె పొట్టలోకి వలీ మొహం కూరుకుపోయింది. జుట్టు ముడేసుకుంటూ లేచి కూచుందామె.

''ఎదవా''

వెల్లకిలా పడుకుని బద్ధకంగా బీ వేపు చూశాడు వలీ. లేచి కూచుని అక్క వేపు చూసి నవ్వేడు.

వలీ ఉదయమే పనిలో చేరేడు. వీలైనప్పుడల్ల కరీం వేపు చూస్తున్నాడు. వాడిలో విచిత్రమైన ఉత్సాహం కడుపు నిండుగా వుంది. బిర్యానీ తిన్నట్టు, మధ్యాహ్నం అన్నం తింటూ పెద్దగా నవ్వేడు. వాడలా నవ్వడం చూడ్డం నారాయణకి మొదటిసారి. టేబిలు దగ్గర్నించి అరిచాడు కరీం.

''ఏరా భావమర్దీ నవుతూండావే''

సాయంత్రం నారాయణా, వలీ టీ తాగి, బీడీలు వెలిగించి 'తాజమహల్' దగ్గరికొచ్చేరు. దానివేపే చూస్తూ నుంచున్నాడు వలీ. తోటలోంచి చల్లటి గాలి తగిలింది వాడికి.

''మా ఇల్లే'' అన్నాడు వలీ.

వలీ వేపు ఒకసారి చూసి పెద్దగా నవ్వేడు నారాయణ.

తరవాత వారం రోజులూ వలీ బొంగరంలా పని చేశాడు. కరీంని చూసిన కొద్దీ కరీం శవం గుర్తొచ్చి హాయిగా వుంది వాడికి. రోజూ రాత్రి బీ విసుక్కుంటున్నా మరీ దగ్గరిగా జరిగి పడుకుంటున్నాడు వలీ. ఉక్కా, చెమట, కిటికీ ధారపోసే వాసనలూ వాళ్లే బాధించడం మానేశాయి. నిద్రలోకి జారే ముందు కళ్లు మూసుకుని రోజుకో చల్లటి కల కనడం అలవాటైంది వాడికి. వలీ ఆలోచనలెప్పుడూ

కరీం చుట్టూ తిరుగుతూండేవి. తరచుగా కరీం వాణ్ణి చావబాదినట్టు కలొస్తూం డేది. వేరే కలలు కనడానికి వలీకి ఎప్పుడూ అవకాశం కలగలేదు. ఎప్పుడేనా సినిమాలు చూసినా కరీం మీద కల్లో పగ తీర్చుకోవ డానికి మాత్రం సరిపోయేవి.

ఇప్పుడు ఒక రోజు రాత్రి ఖాదరు వాడి తోటమాలి. మరో రోజు కరీం ఒంటి కాలితో డాల్డా డబ్బాతో కార్లో కూచున్న వలీని, రోడ్డు మీద వాళ్లనీ అడుక్కుంటూంటాడు. ఓ రోజు తెల్ల పెద్ద కారులో వాడూ నారాయణా సినిమా కెళ్ళేరు. రోజూ ముఖ్యంగా అక్క ఒళ్లో మెత్తని పరుపు మీద నిద్ర. వలీ చుట్టూ 'తాజమహల్ సౌందర్యం, చల్లదనం' కమ్ముకున్నాయి. పగలు ప్లేట్లూ, కప్పులూ కడగడం తియ్యడం ఇబ్బందిగా లేదు. పగలు అవాస్తవంగా రాత్రి వాస్తవంగా వాడి పదకొండేళ్ళ జీవితం వ్య త్యస్తంగా ఓ కొత్త కక్ష్యలో తిరగడం ప్రారంభించింది. బీ రోజు రోజుకీ అందంగా కనిపిస్తోంది వాడికి.

మరో పది రోజుల తరవాత ఓ రోజు మధ్యాహ్నం కరీం బజారుకనీ సంచి తీసుకుని వెళ్ళి పోయాడు. కరీం వెళ్ళిన అరగంటకి ఇప్పుడే వస్తానని చెప్పి బయట పడ్డాడు వలీ. వాడికివాళ సాయంత్రం నారాయణతో సినిమాకెళ్లాలని వుంది. బీడీ కాల్చి, అప్రయత్నంగా ఇంటి వేపు తిరిగేడు వలీ. సందులో ముగ్గురు పక్కపక్కనే గోడవేపు తిరుగున్నారు. సందు దిగుతున్న వలీ కాళ్ల తడిశాయి ('ఎదవ కొడుకుళు')

ఇంటి తలుపు వేసి వుంది. రెండు మెట్లూ ఎక్కి బీని పిలవబోయి ఆగిపోయాడు. నిద్రపోతుంటే అక్కని లేపడం వాడికిష్టం లేదు. కానీ బీ మధ్యాహ్నం రమణమ్మ దగ్గర వుంటుంది. మళ్లీ అరుగెక్కి కిటికీ తలుపు చిల్లులోంచి లోపలికి చూశాడు వలీ. గది అవ తలి తలుపు ఒకటే తీసే వుంది. పలచని చీకట్లో వుంది గది. మంచం మీద పడుకుని వుంది బీ. లోపలి చీకటికి వలీ కళ్ల అలవాటు పడ్డాయి. వాడి గుండె రెంచిలో పెట్టి నొక్కినట్టయింది. బీ పక్కనే మోచేతి మీద ఆని మరో వ్యక్తి పడుకున్నాడు. అతని రెండో చెయ్యి యధాలాపంగా బీ నడుం మీద వుంది. అతని కాలు ఆమె కాలి మీద వేసి వుంది. వలీ చూస్తుండగానే మంచం మీంచి లేచి తాడు మీద లుంగీ చుట్టుకుని నుంచున్నాడు కరీం. ఇప్పుడు బీ నగ్న శరీరం స్పష్టంగా కనిపించింది వలీకి.

మెట్లు దిగి హోటలుకి వెళ్ళిపోయాడు వలీ. కడుపు మీంచి కారు వెళ్ళినట్టుంది వలీకి. వెనకాల తొట్టి దగ్గర కప్పులు కడుగుతూ మూడు కప్పులు పగలకొట్టి కాలవలోంచి బయటకి తోశాడు. కప్పులు కడుగుతూ మోకాళ్ళ మధ్య తలపెట్టుకుని ఏడిచాడు వలీ. సాయంత్రం నారాయణకి చెప్పకుండా వెళ్ళిపోయాడు. బస్సులూ, కార్లూ, లారీలూ అన్నీ వాడి మీదకి వస్తున్నట్టే వుంది. కరీంని వాడికి వచ్చిన బూతులన్నీ తిట్టాడు. రాత్రి పది గంటల వరకూ తిరిగి ఇంటికెళ్ళాడు వలీ. బీ తిట్టినా అన్నం తినకుండా, కింద చాపేసుకుని పడు కున్నాడు. రాత్రి వాడు చచ్చిపోయినట్టూ కరీం. నవ్వుతున్నట్టూ కలొచ్చింది. రెండో రోజు అర్ధరాత్రి మెలకువ వ చ్చింది బీకి. చాప మీద పడుకుని నిద్రలో ఏడుస్తున్నడు వలీ. తమ్ముడికి ఏమైందో అర్ధం కావడం లేదామెకి. వలీకి రాత్రిళ్లు వాడికే అర్ధంకాని చీకటి కలలొస్తున్నాయి. అక్కవేపు చూడ్డానికి భయంగా వుంది వాడికి. సిల్కు, పట్టు బట్టల్లోంచి, పాలరాతి ఇంట్లోంచి బయటపడి బీ ఇప్పుడు వలీ కళ్ళకి మురికి పాతల్తో ఇబ్బందిగా, కొత్తగా కనిపిస్తోంది.

సాయంత్రం బీడీ వెలిగించి సినిమా హాలు దగ్గర నుంచున్నాడు వలీ. హంస లాంటి పెద్ద తెల్ల కారు ఆగింది. అందులోంచి నడి వయసు తెల్లటి వ్యక్తీ ఆయన ఇద్దరు పిల్లలూ దిగేరు. ఆమె వయసు బీ అంత వుంటుంది. కుంకుమా బంగారం కలిపిన రంగులో వుందామె. నేల మీద మోపిన ఆమె పాదాలు ఏవో ఎర్ర పువ్వుల్లా వున్నాయి. తమ్ముడి భుజం మీద చెయ్యి వేసి లోపలకి వెళ్ళిపోయిందామె. కారు కదిలిపోయింది.

బీడీ అవతల పారేశాడు వలీ. కారు రోడ్డు ప్రవాహంలో కొట్టుకుపోయింది. అప్రయత్నంగా హాలు దాటి 'తాజమహలు' వేపు నడిచాడు. లైట్లు వెలిగేయి. హోర్డింగ్ ఎదురుగా నుంచున్నాడు వలీ. తెల్ల రంగు వేసి వున్న వంట మీద పెద్ద రెండు నల్లటి **X** గుర్తులూ, ఓ పక్కగా పేడ ముద్ద వేసి వున్నాయి.

●

## శరణాగతవత్సల

పూర్వీకల్యాణి రాగం – ఆదితాళము

శరణాగతవత్సల రక్షయమాం
భవరోగభిషగ్వర పాలయమాం ....।శరణా।
శరణనలేదా కరుణయెరాదా
తనయుని దయగన తరుణమురా ....।శరణా।

మళ్ళీ ఈ భువి పుట్టితిరా
నీకై లోకము చుట్టితిరా
నేటికి నిను గని పెట్టితిరా
నీ చరణములే పట్టితిరా ....।శరణా।

మాయలొ చిక్కడి అలసితిరా
భవరోగముతో సొలసితిరా
నీపై భారము వేసితిరా
నీ దయ కొరకే వేచితిరా ....।శరణా।

సహస్రాక్షుడవు కావా బాబా
తనయుని దీనత గనలేవా
అహరహమెంతో విరహముతో, నే
తహతహలాడుట గనవేరా ....।శరణా।

....శరణనలేదా కరుణయెరాదా....
....తనయుని దయగన తరుణమురా ....।శరణా।

కడుపున పడడం పుడమిని పడడం
క్షణసుఖములకై పోటీ పడడం
జీవితమంతా బాధలు పడడం
మళ్ళీ జన్మకు త్వరపడడం....

వంతలమయమై అంతమెలేనీ
భవరోగమ్మిక భరింపజాల
శరణురా శరణురా తరుణమిదేరా
కరుణాభరణా భవహరణా ....।శరణా।

— మంత్రవాది శ్రీరామమూర్తి
*Edison, NJ*






# క్రొత్త శీర్షిక ప్రారంభం

పాఠకమిత్రులకు:

మనం ఆంధ్రప్రదేశ్‌కు కొన్ని వేలమైళ్ళ దూరంలో వున్నాం. ఐనా మన మనస్సులు అక్కడే వుంటాయి. తెలుగునాట ఏమేమి జరుగుతున్నాయో మనకు నిత్యం తెలిసే అవకాశాలు తక్కువ. స్థానిక పత్రికలలో కవరేజ్ ఉండదు. అందుకని ప్రతినెలా "హైదరాబాదు లేఖ" అనే పేరుతో ఒక చిన్నశీర్షిక ప్రారంభిస్తున్నాం. దీనిని నిర్వహిస్తున్నవారు ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.,పి.హెచ్.డి – సుప్రసిద్ధ నవలారచయిత. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ముఖ్యమైన సంఘటనలు, సాంస్కృతిక విశేషాలు నెలానెలా మనకు ప్రేమతో అందజస్తూవుంటారు. ఈ నెలతోనే ఈ శీర్షిక ప్రారంభం. ఇది అమెరికా తెలుగువారందరికీ ఆదరపాత్రమవుతుందని ఆశిస్తున్నాము.

ఇదేకాక, ప్రతినెలా ఒక చిన్న ప్రాచీనకవిత కూడా ప్రచురిస్తాము. రసజ్ఞులకు ఇది నచ్చుతుందనే భావిస్తున్నాము. ....................కి.ర.

---

## హైదరాబాదు లేఖ

ఏప్రిల్, మే నెలలు ఆంధ్రప్రదేశ్ ఉగాది వేడుకలతో గడిపింది. కవి, పండితులకు సత్కారాలు, 'ఆంగీరస'కూ స్వాగతం పలకడం, సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనాలు జరిగాయి. రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డిగారు వేదపండితులను, ఓ పదిమంది కవులను సత్కరించారు. ఇలా ఉగాదినాడు చాలా ఖరీదైన శాలువా సంపాదించుకున్నాను. (ఉగాదినాడు ఏం జరిగితే సంవత్సరమంతా అదే జరుగుతుందంటారు మరి). సాంస్కృతిక కార్యక్రమాలు పబ్లిక్‌గార్డెన్స్‌లోని ఇందిరా ప్రియదర్శినీ ఆడిటోరియంలో జరిగాయి. (మనకున్న ఒకేఒక మంచి థియేటర్ రవీంద్రభారతి – షార్ట్ సర్క్యూట్‌తో కొంతభాగం కాలిపోయింది. జూలై నాటికి తెరుస్తారేమో!)

విజయవాడలో ఎండలు మండిపోతున్నాయి. నలభైఆరు డిగ్రీల సెల్సియస్. ప్రజలు మలమల మాడిపోతున్నారు. బంగినిపల్లి, రసాల మామిడిపండ్లు ఈ సంవత్సరం పుష్కలంగా కాచాయి. కిలో నాలుగు రూపాయలకు రేటు పడిపోయింది. ఈ ఎండలలోనే మూడు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. – ఆళ్ళగడ్డ, హిమయత్‌నగర్, సనత్‌నగర్ ( సికిందరాబాదు)లలో – కాంగ్రెసు, బిజెపి, తెలుగుదేశం – మూడు ప్రధానపక్షాలుగా నిలబడ్డాయి. వివరాలు వచ్చే లేఖలో. ఎన్.టి.రామారావు గారు తమ పార్టీ వార్షికసమావేశాలు "మహానాడు" హైదరాబాదులో పెద్ద ఎత్తున జరిపారు. తిరుపతిలో కాంగ్రెసుపార్టీ ప్లెనరీ సమావేశాలు గతనెల వైభవోపేతంగా జరిగాయి. పి. వి. నాయకత్వం రాజకీయంగా బాగా బలపడింది.

ఆర్థికంగా షేర్ మార్కెట్ పతనమైంది. 2500 కోట్ల కుంభకోణం ఒకటి జరిగింది. సి.ఐ. బి. దర్యాప్తు జరుపుతోంది. ఇవీ మనదేశం విశేషాలు. అన్నట్లు ఇటీవల శ్రీ నల్లమోతు సత్యనారాయణగారు హైదరాబాదు వచ్చి అమెరికా విశేషాలు, 1993 లో జరుగుబోయే మహాసభ వివరాలు స్లైడ్లతో చూపించి బహిరంగసభలో చెప్పారు. శ్రీ వంశీ రామరాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రోగ్రాం చాలా బాగా జరిగింది. ప్రముఖ కవిపండితులు శ్రీ వసంతరావు వెంకటరావుగారు విశాఖపట్నంలోను, ప్రముఖ చిత్రదర్శకుడు సత్యజిత్‌రే, కలకత్తాలోను పరమపదించారు. ఇవీ ఈ మేనెల విశేషాలు. మళ్ళీ వచ్చేనెల లేఖతో కలుసుకుందాం! అంతవరకు శలవు.

మీ ముదిగొండ శివప్రసాద్ –మే 20, 1992.

---

తెలుగు కవితా వైభవం — గాథాసప్తశతి

### మళ్ళీ మళ్ళీ

"అతడు దూతిక ద్వారా
ఆమెకు పంపిన సందేశం
వినికూడా విననట్లు నటించి
వింటున్నది మళ్ళీ మళ్ళీ"

(గాథాసప్తశతి: 2–98 సురహివేసుడు (ప్రాకృతం)
తెలుగు అనువాదం: ముదిగొండ శివప్రసాద్)

నేటికి రెండువేల సంవత్సరాలనాటి తెలుగు కవి వ్రాసిన ఒక కవిత యిది. గుంటూరు జిల్లా అమరావతిని రాజధానిగా చేసుకొని శాతవాహనరాజులు నాలుగువందల సంవత్సరాలు పరిపాలించారు. అందులో హాలచక్రవర్తి కాలంలోని కవిత ఇది. క్రీస్తుశకం 18వ సంవత్సరం.

వారిజాక్షులందు, వైవాహికములందుఁ,
ప్రాణవిత్తమానభంగమందుఁ,
చకితగోకులాగ్రజన్మరక్షణమందు
బొంకవచ్చు నఘము; పొందదధిప !

'జీవాత్మకు అన్నతమే మూలం' అనేది శుక్రనీతికి మూలం. దాని విస్తరణమే ఈ పద్యం. ఏమాత్రం బొంకవలసివచ్చినా 'వారిజాక్షులందు వైవాహికములందు' అంటూ సమర్థించుకోవడం సర్వసామాన్యంగా చూస్తున్నాం. ఏవేళ ఏలీల ఆచార్యశుక్రుడు ఉపదేశించినాడో కాని ఇది తెలుగునేల నాలుగుచెరగుల ఇప్పటికీ అబద్ధాలాడడానికి ఆధారంగా నిలిచిపోయింది. బొంకవలసిన సందర్భాలను చూస్తే, వాటిని మినహాయిస్తే, ఇక అబద్ధాలాడవలసిన అవసరం ఎవరికీ ఉండదు. అదే శుక్రనీతిలోని చమత్కృతి.

పోతన కవితకు
సి.నారాయణరెడ్డి వ్యాఖ్య

---

This page is donated by the Law Office of
**Elizabeth Anne Lamb**
277 Broadway, Suite 1308, Corner of Chambers St. & Broadway
New York, NY
**Tel: (212) 385-0222, Fax: (212) 766-0077**

# ఆరుద్ర – "సాహిత్యమే జీవితము – జీవితమే సాహిత్యము"

పార్వతి పొన్నలూరి, Passaic, NJ

## (4)

### కూనలమ్మను మళ్ళీ పలికించిన ఆరుద్ర

పట్టింది బంగారం అనే సామెత మనం వింటూంటాం. ఆరుద్ర ఏ ప్రక్రియ చేబట్టినా అది అద్వితీయం. ముఖ్యంగా కూనలమ్మ పద్యాలు కమనీయం.

పెను సమాసములున్న

పెద్ద వృత్తము కన్న

చిన్న పదమే మిన్న

ఓ కూనలమ్మా!

ఈ పదాలలో అందరికీ అర్థం అయ్యే ఐదారు పదాలలో అనంతార్థం ఇమిడ్చారు ఆరుద్ర. త్వమేవాహమ్, సినీవాలి కావ్యాలు చదివి, 'జ్వరం వచ్చి, ఒళ్ళు తిరిగిన పాఠకులకు పైన చెప్పిన ఇంటింటి పజ్యాలు, ఈ కూనలమ్మ పదాలు ఒక రిలీఫ్. ఏదైన రచించడం ఎందుకు? అంటే 'పరుల మేలును కోరి' అని తన రచనోద్దేశ్యం తెలియజేశారు.

ప్రాచీన సాహిత్యంలో

జపతపంబుల కన్న

చదువుసాముల కన్న

ఉపకారమే మిన్న

ఓ కూనలమ్మా!

మొదలైన పదాలు కొన్ని ప్రచారంలో ఉన్నాయి. వీటిని చదివి, మంత్రముగ్ధునివలె ఆకర్షితుడై ఆరుద్ర ఉత్తేజంగా కూనలమ్మ పదాలు ఆ బాణీలో తన విలక్షణతను నిలుపుకుంటూ రచించారు.

భాగవతమున భక్తి

భారతమున యుక్తి

రామకథలో రక్తి

ఓ కూనలమ్మా!

ఇందు భాగవత భారత రామాయణాల సారాన్ని మూడుముక్కల్లో తెలియజేశారు.

స్వాతంత్ర్యానంతర భారత రాజకీయ స్థితిని

వచ్చె స్వాతంత్ర్యమ్ము

హెచ్చె నిర్బంధమ్ము

స్వేచ్ఛ మంత్రుల సొమ్ము

ఓ కూనలమ్మా!

అంటూ మూడు వరుసలలో తెలియజేశారు.

విషయం పెద్దదా? చిన్నదా? అను తేడాలేకుండా అంత్యప్రాసల్ని అవలీలగా, అలవోకగా వాడారు.

సగము కమ్యూనిష్టు

సగము కాపిటలిష్టు

ఎందుకొచ్చిన రొష్టు

ఓ కూనలమ్మా!

హింసలు, అసభ్యశృంగారం మొదలగు వాటిని క్యాషు చేసుకొను కవుల రాతలు చెదపురుగులకు తప్ప ఇంకెవరికి పనికిరావు. ఈ విషయాన్ని

పేజి పేజికి వధలు

ప్రజలు వొల్లని కథలు

ఆరగించును చెదలు

ఓ కూనలమ్మా!

అంటూ అతి సరళమైన పదాల్లో ఆ కవుల తలల్ని ఖండించినంత పనిజేశారు.

శ్రీశ్రీ, నండూరి, బాపుల గురించి చక్కని పదాలు రచించారు. అంతటివారు ఇంత చిన్నిపదాల్లో ఒద్దికగా ఇమిడిపోయారు.

ఈ పదాలు కొన్ని నీతిదాయకమైనవి, రాజకీయమైనవి కొన్ని, హాస్యరసస్ఫోరకమైనవి మరికొన్ని, శృంగారరసాత్మకమైనవి, పౌరాణికమైనవి అయి పాఠకులకు ఒక్కో పదము ఒక్కో రసగుళికలా అనిపిస్తుంది.

ఇంటింటి పజ్యాలకు, కూనలమ్మ పదాలకు బాపు బొమ్మలు వేసారు. బాపు బొమ్మల్లో ఆరుద్ర కవితాశిల్పం ఇంకా అందంగా కనిపిస్తుంది. ప్రతిదీ ఉదహరింపదగినదే. కాని పాఠకులు స్వయంగా చదువుకొని అనూహ్యమైన ఆనందం పొందాలని నా ఆకాంక్ష.

### ఆరుద్ర వచన రచనలో వైవిధ్యం

ఇంతమటుకు మనం ఆరుద్ర కవితామూర్తిని ఒక్క క్షణకాలం తిలకించగలిగాము. కాని ఆరుద్ర సాహిత్య విశ్వరూపంలో అతడు సృజించిన ప్రక్రియలు మరెన్నో ఉన్నాయి. అవి నాటకాలు, కథలు, అనువాదాలు, వచనరచనలు, వ్యాసాలు మొ॥నవి.

1) నాటకరచన – కవిత్వంలోనే నాటకలక్షణాలు కనబడుతూ ఉండేటట్లు రచనలు చేసే ఆరుద్ర 'కావ్యేషు నాటకం రమ్యం' అని పేరుగాంచిన నాటక ప్రక్రియను వదిలిపెడతారా? లేదు.

వర్గపోరాటాన్ని చిత్రించే 'విషప్రయోగం', 'దేవుని ఎదుట', మొ॥ నాటకాలు, ' అక్కయ్యకు ప్రమోషన్', 'దరఖాస్తు ఫారం' మొ॥ స్త్రీ సమస్యలను చర్చించే నాటకాలు, సాలభంజికవంటి సంగీతరూపకాలు రచించారు. 'శ్రీ కృష్ణదేవరాయ రూపవాణీ రూపకము' మిక్కిలి ప్రసిద్ధి పొందిన నాటకము. మొత్తం పన్నెండు దృశ్యనాటికలు, తొమ్మిది శ్రవ్యనాటికలు సంపుటాల్లో ప్రచురించబడినవి. శ్రీకృష్ణదేవరాయరూపకము రంగస్థలమీద నడిచిన చలనచిత్రంగా ఆచార్య తిరుమల ప్రశంసించారు.

2) కథకునిగా ఆరుద్ర – చాసో ప్రభావంతో 'మచ్చు బియ్యం' అను కథ రాసారు. 1958 లో పుస్తకరూపంలో సుమారు 25 కథలు వెలువడ్డాయి. 'నే చెప్పానుగా', 'ఊరు ఊరుకొంది' అను రెండు సంపుటాలుగా వచ్చాయి. ఈ కథలు జీవితాల్ని విశ్లేషించేవి, మనోవిశ్లేషణ చేసేవి, స్త్రీ సంబంధమైనవి, బాల్యమునకు సంబంధించినవిగా పరిగణనలోకి తీసుకోవచ్చు.

'నే చెప్పానుగా...' అను కథలో రకరకాల మనుష్యులు నే చెప్పానుగా...., నన్నడిగితేనా...., అయినా నా కెందుకులె...., ఏదో పరవాలేదు..., టైం లేదు..., ఇలాంటి మాటలు తరచు వాడుతుంటారు. వీరి మనస్తత్వవిశ్లేషణ ఆరుద్ర చక్కగా చేశారు.

'ఉష్ణమొస్తే బాగుండు...' అను కథలో రోజూ బడికి వెళ్ళడం, బళ్ళో శిక్షలు, చదువుకోడం, విసుగ్గా అనిపించి అన్నకు వచ్చిన తనకూ వస్తే బాగుండును, హాయిగా బడి మానెయ్యొచ్చు, రకరకాల పండ్లు తినొచ్చు

అని ఒక చిన్న పిల్లవాడు అనుకుంటాడు. కానీ చివరకు జ్వరం వచ్చిన అన్న చనిపోతాడు. జ్వరం రావాలని అనుకుంటాడే కానీ, ఆ ఫలితం ఊహించని చిన్నవాడి మనసు కలతచెందుతుంది. ఇది బాల్యంలో ఆలోచనల్ని ప్రతిబింబించే కథ.

స్త్రీ సంబంధి కథల్లో ఆరుద్ర నాటిసమాజంలో స్త్రీ స్థితిగతులకు అద్దం పట్టినట్లు రచించారు. పురుషుడి చేతిలో స్త్రీ ఆటబొమ్మగా, విలాసవస్తువుగా ఉండడాన్ని నిరసించారు. తిరగబడమని వ్యంగ్యంగా హెచ్చరించారు.

వేశ్యావృత్తిని గర్హిస్తూ, ఓ వేశ్యాలలామా! నీవు సంఘానికి పట్టిన చీడపురుగువా! అని ప్రశ్నించారు. ఆ స్థితికి కారణమైన పురుషాహంకారాన్ని తిరస్కరించారు

3) డిటెక్టివ్ కథలు: ఆంధ్ర సాహిత్యంలో అన్ని ప్రక్రియల్ని ప్రయోగాత్మకంగా రచించిన ఆరుద్ర డిటెక్టివ్ కథల్ని కూడ పాఠకులకు ఆసక్తి కలిగే విధంగా రచించారు. 'పలకల వెండిగ్లాసు', 'అహింసా రౌడి', 'అణాకొక బోడ', 'ఆనకట్ట మీద ఆత్మహత్య' , 'త్రిశూలం', 'కొండచిలువ' మొ॥నవి చక్కని విలక్షణతో రచించిన ఘనత ఆరుద్రకే దక్కుతుంది.

ఆరుద్ర వ్యాసాలు– పరిశోధనాత్మక గ్రంథాలు

సమగ్రాంధ్ర సాహిత్య చరిత్ర రచించిన తరువాత కూడ ఆరుద్ర పరిశోధనేచ్ఛ ఏ మాత్రం తగ్గలేదు. వచన సాహిత్యంలో నిర్విరామంగా కృషి చేస్తూనే ఉన్నారు. వ్యాసపీఠం పేరుతో 1981 నుండి 1985 వరకు 173 వ్యాసాలు వివిధ అంశాల మీద రచించారు. వీటిని ఆంధ్రజ్యోతి దినపత్రిక ప్రచురించింది. ఈ వ్యాసాలు 'గురజాడ గురుపీఠం', ' ప్రజాకళలు ప్రగతివాదులు', 'వ్యాసపీఠం' మొ॥గు గ్రంథాలలో చేర్చారు. ఇవికాక ' వేమన్నవేదం', మన వేమన, మహనీయుల కలం చిత్రాలు, రాముడుకి సీత ఏమవుతుంది? అను పరిశోధనాత్మకగ్రంథాలు రచించారు.

చరిత్ర అట్టడుగునపడి భిన్న గొంతుకలతో అరిచే అనేక అంశాలను, వాటి మూలందాక వెళ్ళి అణువణువు పరిశీలించి స్థిరమైన అంశాలను అందరికీ అర్థమయ్యే వ్యవహారిక భాషలో రచించారు. 'అశోకుడు కాలంలో ఆడవారి స్థితిగతులు', ' కృష్ణుడు అసలు సిసలు ఆంధ్రుడా?', 'భగవద్గీత పుట్టు పూర్వోత్తరాలు', ' లంకలో దొరికిన రామాయణం' ఇలా ఆమూలాగ్రం ఉత్కంఠను కలిగించే చర్చనీయాంశాలను సహేతుకంగా మనకు 'వ్యాసపీఠం'లో కనిపిస్తాయి.

కూరజాడ సృష్టించిన ఇద్దరు మధురవాణుల పరిశీలన, మొదలుకొని గురజాడ గురించిన అనేక అంశాలు 'గురజాడ గురుపీఠం' లో పరిశోధించారు.

'మహనీయుల కలం చిత్రాలు' గ్రంథంలో 1955 నుండి 1969 వరకు ఆరుద్ర మహనీయులపై రాసిన వ్యాసాలు ఉన్నాయి.

'నీతి తెలియజెప్ప నిజముగ వేమన

పాతకములనెల్ల పారబట్టి

లోతు తత్వమరసి లోకులకును జెప్పె

విశ్వదాభిరామ వినురవేమ.' అంటూ మూడు పాదాల్లో వామనుడిలా లోకాన్ని ఆక్రమించి, ఆ లోకపు తీరుతెన్నులను అసమాన ప్రతిభతో మనకు అందించిన ప్రజాకవి వేమన. 'వేమన్న వేదం' లో వేమన పద్యాలను 300 పైగ వ్యాఖ్యానసహితంగా అందించారు. కొన్ని పాదాంతరాలను సహేతుకంగా సమర్పిచారు.

'మన వేమన' లో వేమన కాలనిర్ణయంలోని అంశాలు, వేమన చిత్రపటంగురించి ఆరుద్ర విమర్శనాత్మకంగా రచించారు.

సీతారాములు ఒక్క తెలుగువారికేకాక ఆసియాఖండంలోని అనేక దేశాల ప్రజలకు వీరు ఆరాధ్యదైవాలు. అయితే రామాయణం అంతా విని 'రామునికి సీత ఏమవుతుంది?' అని అడిగాడట వెనకటికి ఎవరో మహానుబావుడు. ఈ సామెత అడిగినవారి తెలివితక్కువకు గీటురాయిగా ఈనాడు అందరూ బావిస్తూ ఉంటారు. వైదికంగా, భక్తిపరంగా ఇటువంటి ప్రశ్నలను భరించలేని సమాజం మనది. కానీ, ఆసియాఖండంలోని అనేక దేశాలలో ప్రచారంలో ఉన్న కథలు, వైదిక బౌద్ధ జైనమతాలు ప్రారం చేసినకథలు, వేదాల్లో ఉన్న కథలు అన్నింటిని పరిశీలిస్తే, నిజంగానే రామాయణంలోని దశరథుడు, రామలక్ష్మణులు, సీత, మండోదరి, రావణుడు, హనుమంతుడు, వీరి సంబంధబాంధవ్యాలు ఏ విధంగా ఉన్నాయి? అను ప్రశ్న ఉదయిస్తుంది. రాముడికి సీత ఏమవుతుంది? అను పరిశోధనాత్మక గ్రంథంలో ఆరుద్ర ఈ విషయాలను సహేతుకంగా చర్చించారు. ఆసియా ఖండంలో అనేకజాతులవారు నమ్ముతున్న రామకథల్లోని అంశాలను క్రోడీకరించారు.

కాలక్రమేణా మానవ మానసిక ప్రవృత్తుల్నిబట్టి, వారు ఏర్పరచుకున్న నియమ నిబంధనలనుబట్టి పై పాత్రల సంబంధబాంధవ్యాలు మారుతూ వచ్చాయి. అన్నాచెల్లెలు వివాహమాడుట తప్పుకాని కాలంలో ప్రచారంలో ఉన్న రామకథల్లో రామునికి సీత చెల్లెలుగా చెప్పబడుతూ వచ్చింది. ఈ పద్ధతి నిషిద్ధంకాగానే వీరి సంబంధస్వరూపము మారిపోయింది. అలాగే మండోదరి, రావణుడు, హనుమంతుడు, దశరథుడు, మొదలగు పాత్రల సంబంధబాంధవ్యాలు కూడ మారుతూవచ్చాయి.

సత్యాన్వేషి అయిన ఆరుద్ర ప్రాచీన గ్రంథాలను అనేకం అధ్యయనం చేసి సహేతుకంగా పై విషయాల్ని చర్చించారు.

'సమాజంలో కొన్ని చారిత్రక అవసరాల వలన భక్తిమార్గం ప్రబలమైంది. భక్తులున్నంతకాలం సీతారాములు ఉంటారు. భక్తులు ఏమవుతుందనుకుంటె సీత రాముడుకి అదే అవుతుంది.' అంటూ ముగించారు.

.... ఇంకావుంది.....

## మధుర స్మృతులు

ఆకాశంలో పక్షిలా ఎగిరినా
అవనిలో లేడిలా పరుగెత్తినా
కడలిలో చేపలా ఈదినా
కన్నా! నువ్వే కావాలి
నీ దరికి చేరాలిరా!
మల్లెల సుగంధాలు గ్రోలినా
మధువు గ్రోలే సీతాకోకచిలుకనైనా
మధురస్మృతులు వ్రాసే కలమునైనా
మేఘశ్యామా! నీ మురళీరవం వినాలిరా!
నా,నీ అనే బేధంలేని మనస్సునైనా
నరనారాయణులు
ఒక్కరేనని జ్ఞానం వచ్చినా
నాడీమండలమంతా
వెలుగుల ఆనందంతో నాట్యం చేసినా
నీ ఆటలు, పాటలు, పలుకులు కావాలిరా!
ఏతీరంలో న్నున్నా, ఏ పనిమీద ఉన్నా
ఎవరి దగ్గర ఉన్నా, ఏ పలుకు విన్నా
ఎదపొంగి ఎడబాటు అనేదిలేని
ఏరు పొంగి పొరలినట్లు,
నీ ప్రేమ కావాలిరా కన్నా!!!!!

–పి. రాజ్యలక్ష్మి రంగారావు
*Madras, TN, India*

# UDUPI

**Authentic Indian Vegetarian Cuisine**

***A Full Service Restaurant***



1380 Oak Tree Road, Iselin/ N. Edison, NJ 08830
**Tel: (908) 283-0303 / Fax: (908) 906-6608**

## Catering Plan For Only $6.75 per person

(minimum 25) to include the following: (for a limited time only)

### APPETIZERS
(Select One)

- **Samosa** (1)
- **Mixed Pakora** (2)
- **Green Chilli Pakora** (1)
- **Idly** (1)
- **Medhu Vada** (1)

**Sambhar or Green Chutney**

### MAIN COURSE CURRIES
(Select Two)

- **Alu Mater**
- **Chana Masala** (Chole)
- **Alu Gobhi**(seasonal)
- **Bhindi Masala**(seasonal)
- **Mutter Paneer** *
- **Palak Paneer** *
- **Jal-Farezi**
- **Vegetable Korma**
- **Bengan Masala**
- **Malai Kofta**
- **Shahi Paneer** *
- **Rajma**
- **Dum Aloo**

* 50 ¢ extra

### VEGETABLE PULLAV & ROYAL DAL

### INDIAN BREADS
(Select any combination - One per person)

- **Naan**
- **Plain Paratha**
- **Poori**

### DESSERTS
(Select One)

- **Ras Malai** (1)
- **Gulab Jamun** (1)
- **Payasam / Kheer**
- **Gajar ka Halwa**

### MAKE YOUR OWN CUSTOM MENU (Per Person)

**To the above price add:**

| | |
|---|---|
| Additional Appetizer | 65¢ |
| Additional Curry | $1.35 |
| Additional Paneer Curry | $1.85 |
| Additional Desserts | 65¢ |
| Additional Bread | 75¢ |

For Further details contact: Kusum Jain

- All Prices are based on Pick-Up at Udupi. Delivery is available upon request.
- 50% advance and five (5) days notice required.
- Addition or deletion is allowed three (3) days prior to pickup date only.
- Jain Food is available without Onion & Garlic upon request.
- Prices are subject to change without notice.
- We also prepare Dosa or Uthappam at your premises.

  Rates: $100 Setup charge
  $20/Hr for cook and help (Minimum 2 hrs.)
  $2.00 / Dosa or Uthappam

# త్యాగరాజ కీర్తన

## ఆభోగి రాగం – ఆదితాళము

ప॥ మనసు నిల్పశక్తి లేకపోతే
మధుర గంటల విరుల పూజలేటికి ...॥మ॥

అ.ప.॥ ఘనదుర్మదుడై తామునిగితే
కావేరీ మందాకినీ ఎటు బ్రోచును ...॥మ॥

చ॥ సోమిదమ్మ సొగసుగాంద్ర కోరితే
సోమయాజి స్వర్గార్హుడౌనో
కామక్రోధుడు తపంబొనర్చితే
కాచి రక్షించునే త్యాగరాజనుత ...॥మ॥

ఈ కీర్తనలో చరణములో వచ్చే మాటలు ఏమిటా? అని ఆశ్చర్యముగా వుంటుంది. కల్లూరి వీరభద్రశాస్త్రిగారు వివరించి రాసిన అర్థములు చాలా గొప్పగా వున్నవి.

నిరంతరము అల్లలనాడి కదలుచున్న ఆసనముపై మనము ఎంత స్థిమితముగా కూర్చోవాలి అని ప్రయత్నించినా ఎలా కూర్చొనలేమో అలాగే చంచలమైన మనస్సును ఏకాగ్రతతో శ్రీహరిపై నిలుపలేము. మనస్సు నిలకడలేక, మధుర ఘంటానాదములతో, పుష్పములతో పూజించుట ఏమి ప్రయోజనము? పూజోపచారముల ముందు తీర్థస్నానము ముఖ్యముగదా! మానసికముగా, గర్వాహంకారములతో దుర్మదము కలవాడు, కేవల శారీరకముగా, వ్యయప్రయాసలంది, కావేరీ, గంగానదులలో మునిగానంతమాత్రాన అంతర్శుద్ధి ఏర్పడదు. యజ్ఞము చేసినవారికి సోమయాజి అని, వాని భార్యకు సోమిదేవమ్మ అని సార్థకనామములు. ఈ కీర్తనలో త్యాగబ్రహ్మంగారు బోధించినది. "ఆత్మయజమాని సోమయాజులు. అతని శ్రద్ధయే పత్ని సోమిదేవమ్మ. సోమిదేవమ్మ సొగసుకాంద్ర – అనగా ఇంద్రియనిగ్రహము లేక చంచలాత్ముడై సోమయాజి యజ్ఞము చేసిన, స్వర్గార్హుడు ఎలాగవుతాడు? ఇలాగే కామక్రోధాది దోషము కలవారు తపస్సు చేసిననూ అది అసురగానము. రావణాదులవలె వారికి దైవము రక్షణ యివ్వదు. నిర్మలమైన మనస్సును స్వామి పాదములపై వుంచుతే గానీ ఏకాగ్రత సిద్ధించదు.

త్యాగరాజస్వామివారి ప్రతి కీర్తనలోను, వేద వేదాంతము, భక్తి, ధ్యాన, యోగ సమాధులను చక్కగా వివరించివున్నవి.

– రాణి అంబారావు

*Flushing, NY*

## Medicine

Medicine is as much of an art as it is a science.
So they say- the healing saints from times remote.

The mind and the body interact
In ways more subtle than we will ever know
The foods we eat and the environment we live in
Have more to do with health than we recognize.

The power of the mind to heal we must therefore explore
Much as we do the power of the knife and drugs galore.

Seek we must to learn and find
The subtle influences of the herbs all around.

The role of taste and appetite
For the foods we prefer to eat
We cannot just ignore.

Combat however we must our zeal to generalize
For adaptability and individual variability
Are factors we cannot set aside.

It doesn't seem right in the meanwhile
To ignore what the ancients knew
For I am certain they knew more
In areas we tend to ignore.

Strive we therefore must to integrate
Modern medicine, ancient medicine
And medieval medicine too
All into a single fold if we can.

Each is as empirical as the other if you will
When it comes to treating the chronically ill
And so it is wise to choose what works best
And what in the long run hurts the least

Wisdom of the ages and advances on the horizon
They both must meet in ways hitherto unknown
To heal the sick and keep the healthy healthy.

— DR. U. GOPALA RAO






• **22 kt. GOLD SETS**
EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**•CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue, Edison, NJ 08820
(908) 396-4860
(908) 530-9312
25 Mechanic Street, Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

